ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 16-04- 2026 | సంపుటి: 17, సంచిక: 14, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ



# హార్మోజ్ చుట్టూ ఉద్రిక్తత

## అమెరికా నౌకాదళ వ్యూహంతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి

### రోజుకు వేల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం

- చమురు ఎగుమతులపై భారీ ప్రభావం చూపనున్న దిగ్బంధనం
- హార్మోజ్ జలసంధి చుట్టూ ఉద్రిక్త పరిస్థితులు
- ఘోస్ట్ షిప్పుల ద్వారా ఆంక్షలను తప్పించుకునే ప్రయత్నాలు
- చైనా, భారత్‌తో వాణిజ్య సంబంధాలపై ప్రభావం
- నిల్వలతో తాత్కాలికంగా గట్టెక్కే ప్రయత్నం
- రైల్వే మార్గాల ద్వారా ప్రత్యామ్నాయ రవాణా ప్రయత్నాలు
- అమెరికా వ్యూహం ద్వారా చైనాపై ఒత్తిడి పెంపు
- పూర్తి స్థాయి దిగ్బంధనం అమలు సవాళ్లతో కూడినదే

వాషింగ్టన్: పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అమెరికా చేపడుతున్న నౌకాదళ దిగ్బంధనం ఇరాన్‌పై తీవ్ర ఆర్థిక ఒత్తిడిని సృష్టించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ చమురు రవాణాకు కీలకమైన హార్మోజ్ జలసంధి పరిసర ప్రాంతాల్లో అమెరికా తన నౌకాదళాన్ని వినియోగిస్తూ ఉచ్చు బిగించడం ద్వారా ఇరాన్‌కు భారీ నష్టాన్ని కలిగించాలనే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్యల వల్ల ఇరాన్‌కు రోజుకు సుమారు 43.5 కోట్ల డాలర్లు, అంటే భారత కరెన్సీలో దాదాపు 4 వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంచనా వేయబడుతోంది. ఇప్పటికే అమెరికా విధించిన ఆంక్షలకు కొంతవరకు అలవాటు పడిన ఇరాన్, గతంలోనూ వివిధ మార్గాల్లో తన ఆర్థిక వ్యవస్థను నిలబెట్టుకుంది. ముఖ్యంగా చమురు, సహజ వాయువు ఎగుమతులపై ఆధారపడిన

తరువాయి 2వ పేజీలో...



### ప్రతి గ్రామానికి మెరుగైన సదుపాయాలే

# ప్రభుత్వ లక్ష్యం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- నూతన విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రానికి శంకుస్థాపన
- రూ.7.50 కోట్లతో నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం

ఖమ్మం/ పెనుబల్లి ఏప్రిల్ 15 (ప్రజా కలం న్యూస్) ప్రతి గ్రామానికి మెరుగైన సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సి.ఎం. బుధవారం, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

తరువాయి 2వ పేజీలో...

# బీజేపీ కుట్ర!

## కాంగ్రెస్‌కు భారీ షాక్...

## కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లోకి



### బీజేపీ ద్వంద్వ వైఖరిపై మండిపాటు

- డిలిమిటేషన్ పేరుతో దక్షిణాదిపై కుట్ర ఆరోపణ
- తెలంగాణ హక్కులను కుదించే ప్రయత్నం తీవ్రంగా ఖండన
- మహిళా రిజర్వేషన్‌పై బీఆర్ఎస్ గట్టిపట్టు
- కేంద్ర హామీలు మాటల్లోనే... అమలులో శూన్యం
- ఫీర్జాదిగూడలో రాజకీయ సమీకరణాలు తారుమారు
- కేసీఆర్ నేతృత్వంలో ఉద్యమానికి సిద్ధం - కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం) : మెడ్చల్ జిల్లా ఫీర్జాదిగూడలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. భారీ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు

తరువాయి 2వ పేజీలో...

# అధికార దౌర్జన్యం!

## పరిగి ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూసేకరణపై తీవ్ర నిరసనలు

- 1200 ఎకరాల భూముల స్వాధీనం రైతుల్లో ఆందోళన
- ధర్నాలో పాల్గొన్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- పోలీసుల ఓవరాక్షన్‌పై నాయకుల ఆగ్రహం
- బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్
- రైతుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు
- కవిత అరెస్ట్‌తో ఉద్రిక్త పరిస్థితులు



హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం) : వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని కల్లాపూర్, రాపోల్, భట్ల చందారం గ్రామాల పరిధిలో సుమారు 1200 ఎకరాల భూములను ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున

తరువాయి 2వ పేజీలో...

# మహిళా బిల్లుకు ఓకే!

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



- డీలిమిటేషన్ బిల్లుపై జాగ్రత్తగా పరిశీలన తరువాతే నిర్ణయం
- దక్షిణాది రాష్ట్రాల హక్కులపై రాజీ లేదని కేసీఆర్ స్పష్టం
- 33% మహిళా రిజర్వేషన్లకు మద్దతు పునరుద్ఘాటన
- లోక్‌సభలో దక్షిణాది వాటా తగ్గకూడదని హెచ్చరిక
- 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్‌కు అభ్యంతరం
- జగిత్యాల సభ, పార్టీ ఆవిర్భావ వేడుకలపై దృష్టి

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం) : హైదరాబాద్ సమీపంలోని ఎర్రవెల్లిలో తన నివాసంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులతో కీలక భేటీ నిర్వహించారు.

తరువాయి 2వ పేజీలో...



2లో

## గ్రామీణ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కల్లూరులో రూ.10.50 కోట్లతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం
- కల్లూరు నారాయణపురంలో రూ.2.75 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన

# హక్కులపై హీట్

## మహిళా రిజర్వేషన్‌పై కాంగ్రెస్ స్పష్టమైన ధోరణి

అమలు ఆలస్యం చేస్తే సహించమని హెచ్చరిక - డీలిమిటేషన్ పేరిట హక్కుల కోతకు వ్యతిరేకం

"హిస్సా చోరీ" అంటూ కేంద్రంపై రాహుల్ విమర్శలు ఒబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రాధాన్యతపై దృష్టి

దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు కట్టుబాటు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:దేశంలో మహిళల రాజకీయ సాధికారత కోసం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో అంకితభావంతో మద్దతు ఇస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. మహిళలకు శాసనసభలు, పార్లమెంట్‌లలో 33 శాతం ప్రాతినిధ్యం కల్పించడం సమాజంలో సమానత్వా నికి కీలకమైన అడుగని ఆయన పేర్కొన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని నిజాయితీగా అమలు చేయడం కంటే రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని రాహుల్ గాంధీ ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...



# హార్మోజ్ చుట్టూ ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి...

ఇరాన్, చైనా, యూఏఈ, తుర్కియ వంటి దేశాలతో వాణిజ్యాన్ని కొనసాగిస్తూ యంత్రాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార పదార్థాలను దిగుమతి చేసుకుంటోంది. అంతేకాకుండా, అంతర్జాతీయ ఆంక్షలను తప్పించుకోవడానికి ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌ను నిలిపివేసి "ఘోస్ట్ షిప్స్" ద్వారా చమురును రహస్యంగా రవాణా చేసే విధానాన్ని కూడా అవలంబిస్తోంది. యుద్ధ పరిస్థితుల్లో హార్మోజ్ జలసంధిపై ఇరాన్ తన నియంత్రణను పెంచి, కొందరు మిత్రదేశాల నౌకలకు మాత్రమే అనుమతులు ఇస్తూ, ఇతర దేశాలపై పరిమితులు విధిస్తోంది. ఇదే సమయంలో పీపాకు సుమారు 87 డాలర్ల ధరకు రోజుకు దాదాపు 15 లక్షల పీపాల చమురును విక్రయిస్తూ, యుద్ధం కారణంగా గత నెలలో తన చమురు ఎగుమతులను 40 శాతం వరకు పెంచినట్లు సమాచారం. ఈ చర్యల ద్వారా తాత్కాలికంగా ఆదాయాన్ని పెంచుకున్నప్పటికీ, దీర్ఘకాలంలో ఈ పరిస్థితి కొనసాగడం కష్టమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా దిగ్బంధనం అమలు పూర్తిస్థాయిలో జరిగితే ఇరాన్‌కు చమురు ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. సముద్రంలో నిల్వ ఉంచిన ట్యాంకర్ల రూపంలో దాదాపు 15.4 కోట్ల పీపాల ముడి చమురు నిల్వలు ఉన్నప్పటికీ, ఇవి కేవలం కొద్ది కాలం మాత్రమే ఉపశమనం కలిగిస్తాయి. దీర్ఘకాలంలో ఎగుమతులు తగ్గిపోవడం, టోల్ వసూళ్లు నిలిచిపోవడం వల్ల ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన దెబ్బ తగిలే ప్రమాదం ఉంది. ఇక భారత్, చైనా వంటి పెద్ద దేశాలకు పెట్రోకెమికల్స్, ప్లాస్టిక్స్, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు కూడా ఈ దిగ్బంధనం కారణంగా ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా చైనా తన ముడి చమురు దిగుమతుల్లో గణనీయమైన భాగాన్ని ఇదే మార్గం ద్వారా పొందుతున్న నేపథ్యంలో, ఈ దిగ్బంధనం ద్వారా అమెరికా చైనాపై కూడా పరోక్ష ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ దిగ్బంధనాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం అమెరికాకు సవాళ్లతో కూడినదే. హార్మోజ్ జలసంధి గుండా ప్రతిరోజూ భారీగా నౌకల రాకపోకలు జరుగుతుండటంతో వాటిని నియంత్రించడం కష్టతరంగా మారుతుంది. ఇందుకోసం పెద్ద సంఖ్యలో యుద్ధ నౌకలను వినియోగించాల్సి రావడం వల్ల ఖర్చు, వ్యూహాత్మక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో ఇరాన్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. మధ్య ఆసియా దేశాలైన కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్ మార్గంగా రైల్వే రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తూ, సముద్ర మార్గాలపై ఆధారాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తోంది.

2016లో చైనా నుంచి ఇరాన్‌కు మొదటి గూడ్స్ రైలు చేరినప్పటి నుంచి ఈ మార్గం ప్రాముఖ్యత పెరిగింది. అయితే రైల్వే మార్గం ద్వారా హైడ్రోకార్బన్ల రవాణా సాంకేతికంగా క్లిష్టమైనది కావడంతో, ఇది పూర్తిస్థాయి ప్రత్యామ్నాయంగా మారడం కష్టమనే అభిప్రాయాలు ఉన్నాయి. మొత్తం మీద అమెరికా అమలు చేస్తున్న దిగ్బంధనం తాత్కాలికంగా ఇరాన్‌కు గట్టి దెబ్బతీసే అవకాశమున్నప్పటికీ, దీర్ఘకాల ప్రభావం అమలు విధానం, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# బీజేపీ కుట్ర!

మొదటి పేజీ తరువాయి...

పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తగా చేరిన నేతలకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల పెంపు విషయంలో కేంద్రం ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. ఒకవైపు హామీలు ఇస్తూ, మరోవైపు ఆచరణలో వాటిని అమలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు.

## డిలిమిటేషన్‌పై ఆందోళన... దక్షిణాదికి అన్యాయం?

డిలిమిటేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ ఇది కేవలం నియోజకవర్గాల పునర్విభజన కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్న కుట్ర పథకమని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం డిలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్రను విస్మరించడం అన్యాయమని అన్నారు.

## మహిళా సాధికారతలో బీఆర్ఎస్ ముందంజ

మహిళా సాధికారతకు బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మార్కెట్ కమిటీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచినట్లు తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్‌పై తీర్మానం ఆమోదించడం ద్వారా తమ నిబద్ధతను చాటుకున్నామని వెల్లడించారు.

## కేటీఆర్ హెచ్చరిక... పోరాటానికి సిద్ధం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అయితే డిలిమిటేషన్ బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. కేసీఆర్ నాయకత్వంలో తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డిలిమిటేషన్ తర్వాత కూడా అదే స్థాయిలో కొనసాగాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ మిత్రుడు కాదని విమర్శిస్తూ, 2014 ఏపీ పునర్విభజన చట్టంలో ఇచ్చిన సీట్ల పెంపు హామీని ఇప్పటివరకు అమలు చేయలేదని గుర్తుచేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లుగా అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కు, లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కు పెరుగుతాయని ప్రచారం చేస్తున్నప్పటికీ, డిలిమిటేషన్ బిల్లులో ఆ అంశం కనిపించడంలేదని పేర్కొన్నారు.

## రాజకీయంగా కొత్త సమీకరణాలు

ఫీర్జాదిగూడలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి జరిగిన ఈ చేరికలు స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ మార్పులు మరింత ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫీర్జాదిగూడలో జరిగిన ఈ కార్యక్రమం కేవలం పార్టీ మార్పిడికే పరిమితం కాకుండా, కేంద్ర-రాష్ట్ర రాజకీయాలపై బీఆర్ఎస్ గట్టిగా తన స్వరాన్ని వినిపించిన వేదికగా నిలిచింది. డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, దక్షిణాది హక్కుల వంటి అంశాలపై భవిష్యత్ రాజకీయ పోరాటాలకు ఇది సంకేతంగా భావిస్తున్నారు.

# ప్రతి గ్రామానికి మెరుగైన సదుపాయాలే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

దయానంద్ లతో కలిసి టీజీ ఎన్పిడిసిఎల్ ద్వారా పెనుబల్లి మండలం తుమ్మలపల్లిలో నూతనంగా నిర్మించనున్న విద్యుత్ నియంత్రికల మరమ్మతు కేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, పెనుబల్లిలో రూ.7 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యం, విద్య రంగాలను అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. అలాగే విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొంటూ, ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. నూతనంగా చేపట్టిన సబ్‌స్టేషన్ల నిర్మాణం, మరమ్మత్తు కేంద్రాల ద్వారా వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు ప్రస్తుత సబ్‌స్టేషన్లపై ఉన్న ఓవర్ లోడ్ తగ్గుతుందని తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ల ద్వారా వేలాది మంది వినియోగదారులకు ప్రయోజనం కలగడంతో పాటు విద్యుత్ వోల్టేజ్ నియంత్రణ, పవర్ ఫ్యాక్టర్ మెరుగుదల సాధ్యమవుతుందని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యుత్ రంగంలో చేపడుతున్న సబ్‌స్టేషన్లు, మరమ్మత్తు కేంద్రాల నిర్మాణం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతాయని, వేసవిలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుందని తెలిపారు. ఆరోగ్య, విద్య రంగాల బలోపేతంతో ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతా యని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, డి.ఎం అండ్ హెచ్.ఓ. డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ రాజశేఖర్ గౌడ్, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లుకు ఓకే!

మొదటి పేజీ తరువాయి...

ఈ సమావేశంలో దేశ, రాష్ట్ర రాజకీయాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ బిల్లు మరియు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులపై పార్టీ వైఖరిని కేసీఆర్ వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో ఈ బిల్లుకు మద్దతుగా తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రాజ్యసభలో కూడా బీఆర్ఎస్ ఎంపీలు ఈ బిల్లుకు మద్దతు పలుకుతారని తెలిపారు. అయితే నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై మాత్రం కేసీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలిగే విధంగా ఎలాంటి మార్పులను అంగీకరించబోమని స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న సీట్ల శాతం (24%) ఏమాత్రం తగ్గకూడదని ఆయన హెచ్చరించారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ చేపడితే జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన రాష్ట్రాలు నష్టపోయే పరిస్థితి తలెత్తకూడదని ఆయన అన్నారు. డీలిమిటేషన్ బిల్లులోని ప్రతీ అంశాన్ని పూర్తిగా అధ్యయనం చేసిన తరువాతే పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ వెల్లడించారు. అంతవరకు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదని పార్టీ నాయకులకు సూచించారు. అదే సమయంలో పార్టీ కార్యకలాపాలపై కూడా దృష్టి సారించిన కేసీఆర్, ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొత్తంగా మహిళా సాధికారతకు మద్దతు ఇస్తూనే, దక్షిణాది రాష్ట్రాల హక్కుల విషయంలో కఠిన వైఖరిని కేసీఆర్ స్పష్టం చేసినట్లు ఈ సమావేశం ద్వారా వెల్లడైంది.

# గ్రామీణ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క - కల్లూరులో రూ.10.50 కోట్లతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం
- కల్లూరు నారాయణపురంలో రూ.2.75 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన



ఖమ్మం /కల్లూరు, ఏప్రిల్ 15(ప్రజా కలం న్యూస్ )

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో పర్యటించారు. ముందుగా కల్లూరు మండలంలో నారాయణపురం గ్రామంలో 2 కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి, 10 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్, వైద్య సేవలు, మౌళిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.

కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ద్వారా కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిసర పలు గ్రామాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతోనే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని తెలిపారు. 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, విద్యుత్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హక్కులపై హీట్

మొదటి పేజీ తరువాయి...

మహిళా రిజర్వేషన్ అమలును జనగణన, డీలిమిటేషన్ వంటి ప్రక్రియలకు అనుసంధానం చేసి ఆలస్యం చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటో దేశ ప్రజలకు తెలియాలని ఆయన ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియపై మాట్లాడుతూ, ఇది కేవలం నియోజకవర్గాల పునర్విభజన మాత్రమే కాకుండా, కొన్ని వర్గాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని తగ్గించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఒబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వాటాను తగ్గించేలా చర్యలు తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. "హిస్సా చోరీ" జరుగుతోందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇక దక్షిణాది రాష్ట్రాల విషయానికి వస్తే, జనాభా నియంత్రణలో ముందంజలో ఉన్న ఈ రాష్ట్రాలకు డీలిమిటేషన్ వల్ల అన్యాయం జరిగే అవకాశం ఉందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. జనాభా ఆధారంగా సీట్ల పెంపు చేస్తే, అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని, ఇది సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం చట్టంగా ఆమోదించడం సరిపోదని, అది సమగ్రంగా అమలులోకి రావాలంటే సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం వంటి అంశాలను కూడా సమాంతరంగా పరిగణనలోకి తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు.

ముఖ్యంగా మహిళలలోనే వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం దేశ రాజకీయాల్లో మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ అంశాలు కీలక చర్చగా మారిన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ తన స్పష్టమైన వైఖరిని ప్రకటిస్తూ ఒకవైపు మహిళల హక్కులకు మద్దతు ఇస్తూనే, మరోవైపు కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ప్రశ్నిస్తోంది. భవిష్యత్తులో ఈ అంశం మరింత రాజకీయ వేడి తెచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మీకు కావాలంటే ఇదే కథనాన్ని ఇంకా ఘాటుగా, ఎడిటోరియల్ స్టైల్‌లో లేదా చిన్న వెర్షన్‌గా కూడా తయారు చేసి ఇస్తాను.

# అధికార దౌర్జన్యం!

మొదటి పేజీ తరువాయి...

రైతులు ఆందోళనకు దిగారు. చిన్న, సన్నకారు రైతుల భూములను బలవంతంగా తీసుకోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు రైతులకు మద్దతుగా వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట తీవ్రమైన ఎండలో బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళన చేస్తున్న నాయకులపై పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో కల్వకుంట్ల కవిత, విశారదన్ మహారాజ్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు ఓవరాక్షన్ ప్రదర్శిస్తున్నారని నాయకులు మండిపడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేసి బంటారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని తీవ్ర విమర్శలు గుప్పించారు.

ఎన్నో ఏళ్ల క్రితం ప్రభుత్వం ఇచ్చిన భూములను తిరిగి లాక్కోవడం రైతుల నోటికాడ బుక్క లాక్కోవటమేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెనం మీద ఉన్న రైతులు ఇప్పుడు పొయ్యిలో పడ్డట్టయ్యారని వ్యాఖ్యానించారు. పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఈ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ భూముల్లో వెయ్యి ఎకరాలకు పైగా అసైన్డ్ భూములే ఉండగా, మిగతా భూములు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులవేనని తెలిపారు. దీంతో రైతులు పూర్తిగా జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లో పసుపు రైతులు మద్దతు ధర కోసం పోరాడుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో రుణమాఫీ, ఎరువుల కొరత వంటి సమస్యలు రైతులను వేధిస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమని ఆరోపించారు. మూసీ శుద్ధి పేరుతో ఒకవైపు హామీలు ఇస్తూ, మరోవైపు పరిశ్రమల ద్వారా కాలుష్యాన్ని పెంచుతున్నారని విమర్శించారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించే హామీ కూడా లేదని మండిపడ్డారు. ఇక ముందు కూడా రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకునే ప్రతి చోట తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ ఉద్యమం చేస్తుందని హెచ్చరించారు. బలవంతపు భూసేకరణను పూర్తిగా నిలిపివేసే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతుల సమస్యలు పరిష్కారం కావాలంటే పిడికిలెత్తి పోరాటం చేయాల్సిందేనని, తెలంగాణ రాష్ట్రం కూడా అలాంటి పోరాటాల ద్వారానే సాధించుకున్నామని గుర్తుచేశారు.

# తానూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల జోరు

## - ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

తానూర్, ఏప్రిల్ 15(ప్రజా కలం): తానూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచడమే లక్ష్యంగా అధ్యాపక బృందం ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది,పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాలలోని వసతులపై అవగాహన కల్పిస్తున్నారు, ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాలలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు,డిజిటల్ క్లాస్ రూమ్‌ల ద్వారా నాణ్యమైన బోధన అందిస్తున్నామని, గతంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను పాంప్లెట్ల ద్వారా వారికి వివరించి భరోసా కల్పించారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో లభించే ఉచిత సీట్ల ప్రాధాన్యతను గురించి కూడా వివరించారు,

అడ్మిషన్ల పెరుగుదల కోసం కళాశాల సిబ్బందిని 4 బృందాలుగా విభజించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, ఇందులో అధ్యాపకులు ఫణిరాజశేఖర్, విజయ్, రాజేందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### మక్కల కొనుగోలు కేంద్రం ని

# సందర్శించిన జువ్వడి కృష్ణ రావు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15( ప్రజా కలం ప్రతినిధి )

మండల కేంద్రంలోని మక్కల కొనుగోలుకేంద్రాన్నిసందర్శించి,రైతులతో మాట్లాడిన జువ్వడి కృష్ణ రావు కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చెయ్యాలని, రైతులకు ఇబ్బంది కలుగకుండా ఇంక కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి, జొకిన మక్కలసంచులు త్వరగ లోడింగ్ త్వరగా పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎలాల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బుస రాజేష్,ఎలిసే రాజు, గుడ ఐలాపూర్ భూమారెడ్డి, గూడ రాజారెడ్డి,పిట్టల వంశీ,కళ్లెం సత్య రెడ్డి,రెబ్బటి శేఖర్, తిమ్మని రాములు,వల్గొట్ నరేష్ బజ్జి సంజీవ్, కనుక జగన్, తదితరులు పాల్గొన్నారు.

# తీగల విక్రమ్ కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణ రావు

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి ) ఇబ్రహీంపట్నం చెందిన



తీగల విక్రమ్ తల్లి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు. ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎలాల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బుస రాజేష్,ఎలిసే రాజు, గుడ ఐలాపూర్ భూమారెడ్డి, గూడ రాజారెడ్డి,పిట్టల వంశీ,కళ్లెం సత్య రెడ్డి,రెబ్బటి శేఖర్, తిమ్మని రాములు,వల్గొట్ నరేష్ బజ్జి సంజీవ్, కనుక జగన్,తదితరులు పాల్గొన్నారు

### ఖుతుబోద్దీన్ పాషా,అజీమ్ కుటుంబాలకు

# టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పరామర్శ



మెట్ పల్లి ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు సంతాపం వ్యక్తం చేశారు.గత ఐదు రోజులు క్రితం వారి తల్లి మరణించగా బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని.ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని సుజిత్ రావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,వెంకట గిరి,కల్లెడ గంగాధర్,సావుడాల సంజీవ్,బైండ్ల శ్రీకాంత్,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

### ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు

# ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ...

మెట్‌పల్లి, ఏప్రిల్ 15: (ప్రజా కలం ప్రతినిధి ) కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టి యు డబ్ల్యు జే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ప్రెస్ క్లబ్ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, సంయుక్త కార్యదర్శి పింజరి శివకుమార్, కార్యవర్గ సభ్యులు మహేందర్ ,బొల్లం రాజు, కుర్ర రాజేందర్, హైమద్, రఫీ హులా, సభ్యులు అమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



### కప్పారావుపేట గ్రామ చెరువు లో

# ప్రమాదవశాత్తు పడి వృద్ధుడు మృతి

**- మృతుడు మొక్కట్రావ్ పేట గ్రామానికి చెందిన అంకతి పెద్ద కోటయ్య**

**- కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్ కుమార్**

ఎండపల్లి, వెల్గటూర్ ఏప్రిల్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజ కవర్గం వెల్గటూర్ మండలం మోక్కట్రావు పేట గ్రామానికి చెందిన అంకతి పెద్ద కోటయ్య తండ్రి లింగయ్య వయస్సు 65 సంవత్సరాలు పెరిక కులం అను అతడు కూలీ పనులు చేసుకొని జీవిస్తాడు. తేది 14.04.2026 మంగళవారం రోజున ఉదయం 8 : 00 గంటలకు పెద్ద కోటయ్య ఇంటి నుంచి పశువులను మేపడానికి వెళ్లి అట్టి పశువులు కప్పారావుపేట గ్రామా శివారు లో గల చెరువులోకి పోగా వాటిని తోలడానికి పెద్ద కోటయ్య చెరువు లోకి దిగగా, ప్రమాదవశాత్తు నీటి లో మునిగి మరణించినాడని అతని కొడుకు అంకతి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా మృతుడు చనిపోయిన చెరువు స్థలాన్ని సందర్శించి మృతుడి శవాన్ని చెరువులోంచి బయటకు తీపించి అక్కడే శవ పంచనామా నిర్వహించి ఆ తర్వాత మృతుడి శవం కు పోస్ట్ మార్టం



నిమ్మితం ప్రభుత్వ హసు పత్రి జగిత్యాల కు తరలించిటం జరిగింది. మృతుడు పశువులను మేపే క్రమం లో ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఇట్టి కేసు దర్యాప్తు కొనసాగు తుందని వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉ దయ్ కుమార్ తెలిపారు.

### అంగన్ వాడి కేంద్రంలో పోషణ

# పక్వాడ అవగాహన కార్యక్రమం

**- రాజక్కపల్లి గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం అధ్యక్షతన**



ఎండపల్లి, వెల్గటూర్ ఏప్రిల్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామం లో పోషణ పఖ్వాడా కార్యక్రమం సందర్భంగా, వెల్గటూర్ వన్ సెక్టార్ పరిధిలోని రాజక్కపల్లి అంగన్ వాడి కేంద్రం లో గ్రామ సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం అధ్య క్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సంద ర్భంగా సర్పంచ్ దోరిశెట్టి మల్లేశం మాట్లాడుతూ పిల్లలను చిన్న వయస్సు నుంచే మంచి విలు వలతో పెంచి వారికి ఉత్తమ విద్యను అందించాలని సూచించా రు. పిల్లలు భవిష్యత్తు లో ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించేలా ప్రోత్స హించాలన్నారు. తల్లి దండ్రులు పిల్లల చదువు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారి అభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు. ఇందు లో భాగంగా, జంక్ ఫుడ్ విని యోగాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న మాట్లా డుతూ ఆరు సంవత్సరాల లోపు పిల్లల మెదడు సుమారు 80 శాతం వరకు అభివృద్ధి చెందు తుందని ఈ కీలక దశలో పిల్లలకు పోషక విలువల తో కూడిన సమతుల్య ఆహారం అందించడం అత్యంత అవసరమని ఆమె తెలిపారు. అలాగే సరైన సమయం లో పిల్లల వయసుకు తగిన బరువు, ఎత్తు పెరుగుదల జరుగుతున్నాయా, లేదా అలాగే సరైన సమయం లో నడవడం, మాట్లాడడం, పరుగెత్తడం వంటి అభివృద్ధి మైలురాళ్లు సాధిస్తు న్నారా లేదా అనే విషయాలను తల్లిదండ్రులు తప్పకుండా గమ నించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రవంతి, గ్రామ వార్డు సభ్యులు బొడ్డు రమేష్, బోడ కుంటి తిరుపతి, బోడకుంటి పోచయ్య, కొల్లూరి జితేందర్, అంగన్ వాడి టీచర్ దోరిశెట్టి తిరుమల, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ గంగరాజు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

**- అరైవ్...అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విస్తృత రోడ్డు భద్రత అవగాహన**

జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజాకలం)

చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అలవరచుకోవడం ద్వారా బాధ్యతాయుత పౌరులుగా ఎదగవచ్చనే లక్ష్యంతో అరైవ్, అలైవ్ కార్యక్రమం కింద జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మూడవ రోజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ద్వారా తల్లిదండ్రుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు డియర్ పేరెంట్స్, ప్లీజ్ బై ఏ హెల్మెట్ ఫర్ మీ అండ్ మామ్ అనే సందేశంతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని సూచించారు. అలాగే విద్యార్థులకు రోడ్డు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, స్కూల్‌కు వెళ్లే సమయంలో ఇరుపక్కల




చూసుకుని జాగ్రత్తగా దాటడం, స్కూల్ బస్సులో ఎక్కడం, దిగడం సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం వంటి అలవాట్లు నిత్యజీవితంలో పాటించాలని సూచించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**- ఆదనపు కలెక్టర్ బీఎస్ లత**

జగిత్యాల్ ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజాకలం)

జగిత్యాల జిల్లాలోని రాయికల్ తహసీల్దార్ కార్యాలయంను బుధవారం జగిత్యాల జిల్లా ఆదనపు కలెక్టర్ బి ఎస్ లత ఆకస్మిక తనిఖీ చేశారు. భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ, సాధాబైనామకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు.జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థులకు హెల్మెట్ ధరించడం గురించి వివరించిన ఎస్సై

**- ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో**

ఎండపల్లి, ధర్మారం ఏప్రిల్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో అరైవ్, అలైవ్ ప్రోగ్రామ్ లో భాగంగా బుధవారం రోజున ధర్మారం బ్రిలియంట్ హై స్కూల్ విద్యార్థుల కు హెల్మెట్ ధరించడం గురించి వివరించారు ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బస్సు ఎక్కుతున్నప్పుడు తీసుకో వాల్సిన జాగ్రత్తలు గురించి, రోడ్డు క్రాసింగ్ చేసే విధానం గురించి మూల మలుపుల వద్ద ఎలా వెళ్లాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్రిలి యంట్ హై స్కూల్ యజమాన్యం, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నట్లు ధర్మారం ఎస్ఐ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.



### గుల్లకోట అంగన్ వాడి కేంద్రం 1 లో

# పోషణ పక్వాడ కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్**



ఎండపల్లి, ఏప్రిల్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో అంగన్ వాడి కేంద్రం-1 లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించ డం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ గర్భవతులు సరైనా విటమిన్స్ తీసుకోవాలని, వ్యాయమం చేయాలని, ప్రతి రోజు అంగన్ వాడి కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని, పాలు గుడ్లు స్వీక రించాలని, ప్రభుత్వ దవాఖాన లో వైద్యం చేయించుకోవాలని సూచించడం జరిగింది. ఒక చిన్నారికి సర్పంచ్ మల్లేష్ గౌడ్ అన్న ప్రాసన చేశారు. ఈ కార్య క్రమ ముఖ్య ఉద్దేశం గర్భిణీలు మొదటి 1000 రోజుల ప్రాము ఖ్యత గురించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. పోషణ, ఆహారం, అన్ని రకాల సూచనలు చేసి గర్భిణీల ను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ సర్పంచ్ మల్లేష్ గౌడ్ ను అంగన్ వాడి టీచర్లు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మునిందర్ అంగన్ వాడి టీచర్లు సువర్ణ, భూలక్ష్మి, పుష్పలత, గంగా జమున ఎం ఎల్ హెచ్ పి రక్షిత, ఏఎన్ఎం సునీత, ఆశ వర్కర్లు, లక్ష్మి, స్వప్న సుజాత, గర్భవతులు, పిల్ల తల్లులు, పిల్లలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

మెట్ట్ పల్లి ఏప్రిల్ 15 (ప్రజా కలం ప్రతినిధి )



మెడికవర్ హాస్పిటల్స్ హై టెక్ సిటీ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో బుధవారం గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక హృదయ పరీక్షల శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్. నితిన్ అన్నారపు పాల్గొని ప్రజలకు గుండె ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య సలహాలు అందించారు. శిబిరంలో గుండె సంబంధిత సమస్యలపై నిపుణుల వైద్య సలహాలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు, ఈసీజీ పరీక్ష, గుండె వ్యాధుల ప్రమాద సూచనల అంచన, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు, గుండె ఆరోగ్యంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు.

# రాజకీయాలు వదిలి రైతులను ఆదుకోవాలి

**- మాజీ పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి**

మల్లాపూర్ ఏప్రిల్ 15 ( ప్రజా కలం ప్రతినిధి)

మల్లాపూర్ మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ తూకం ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీ పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా మార్క్‌ఫెడ్ ఎండీ హబీబ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో రాజకీయ లబ్ధి కోసమే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, కానీ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత నెల రోజులుగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద వేచి చూస్తున్నా అధికారులు స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. మార్క్‌ఫెడ్ ఎండీ హబీబ్ కు వినతి పత్రం అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించి గురువారం నుంచి మక్కల తూకం ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. నెల రోజులుగా కొనుగోలు ప్రక్రియ నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాజకీయాలను పక్కన పెట్టి రైతులకు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో సురుకంటి అంజిరెడ్డి, రొడ్డ మహేష్ యాదవ్, హనుమాన్లు, లింగంపల్లి వంశీ, సంజీవరెడ్డి, గంగారెడ్డి, లింగంపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు



ప్రజా కలం

గురువారం, ఏప్రిల్ 16, 2026

# నెక్స్ట్ ఏంటీ...

ఇస్లామాబాద్‌లో జరిగిన అమెరికా–ఇరాన్ చర్చలు ఏ ఒప్పందం లేకుండానే ముగియడంతో, రెండు దేశాల మధ్య దీర్ఘకాలిక శాంతి సాధ్యమా అనే ప్రశ్నలు మళ్లీ ఉత్పన్నమవుతున్నాయి.ఇరాన్, అమెరికా మధ్య చర్చలు విఫలం కావడంతో.. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు మరోసారి ఇరాన్‌లోని అణు మౌలిక సదుపాయాలపై దాడులకు తెగబడే ప్రమాదం ఉంది. అదే జరిగితే యుద్ధం మరింత తీవ్రతరం అవుతుంది. హోర్ముజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలు తిరిగి ప్రారంభం కాకపోతే.. చమురు రవాణా నిలిచిపోయి ఇంధనం ధరలు భారీగా పెరిగి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడనుంది. యుద్ధం పూర్తి స్థాయికి చేరడం, ఆర్థిక ఆంక్షల కారణంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉంది.ఇస్లామాబాద్ చర్చలు విఫలం కావడంతో.. పశ్చిమాసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. అయితే చర్చల్లో మధ్యవర్తి పాత్ర పోషిస్తున్న పాకిస్థాన్.. పూర్తి స్థాయి యుద్ధం జరగకుండా తన వంతు ప్రయత్నాలు చేయొచ్చు. వాస్తవానికి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తోంది ఇస్లామాబాద్ అయినప్పటికీ.. తెర వెనుక చక్రం తిప్పుతోంది చైనానే అని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్ యుద్ధం వల్ల చైనాకు కొన్ని లాభాలు ఉన్నప్పటికీ.. దాడులు తీవ్రమైతే మాత్రం బీజింగ్‌కు ఆర్థికంగా భారీ నష్టాలు వచ్చే పరిస్థితి ఉంటుంది. దీంతో యుద్ధం తీవ్రతరం కాకుండా చూడటానికి చైనాతోపాటు రష్యా ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది.అమెరికా, ఇరాన్ మధ్య మధ్యవర్తి పాత్రను పాకిస్థాన్ పోషించడంతో.. ఆ దేశ ప్రతిష్ఠ పెరిగిందని.. విశ్వగురువుగా చెప్పుకొనే మోదీ మాత్రం సైలెంట్ అయిపోయారని ప్రతిపక్షాలు ఎద్దేవా చేశాయి. భారత్ ఏకాకిగా మారితే.. పాకిస్థాన్ అందరి ప్రశంసలు పొందుతోందనే విమర్శలు వచ్చాయి. అయితే ట్రంప్ మొండి వైఖరి గురించి భారత్‌కు బాగా తెలుసు. అమెరికా అధ్యక్షుడి చేతిలో పాక్ పాలకులు కీలుబొమ్మగా మారిన వైనం కూడా అందరికీ తెలుసు. మరోవైపు తమ అగ్రనేతలను కోల్పోవడంతో ఇరాన్ ప్రతీకారంతో రగిలిపోతోంది. అణు కార్యక్రమం నుంచి పూర్తిగా వైదొలగడానికి ఇరాన్ ఏమాత్రం సుముఖంగా లేదు.అన్నింటికంటే ముఖ్యంగా 140 కోట్ల మందికిపైగా ఉన్న తమ ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత మోదీ సర్కారుపై ఉంది. ఇదే భారత ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కూడా. అదే సమయంలో యుద్ధం వల్ల తలెత్తే నష్టాలు కూడా భారత్‌కు బాగా తెలుసు. అందుకే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని అమెరికా, ఇరాన్‌లను పదే పదే కోరింది. కానీ తన ప్రయోజనాలు, ఇరు వర్గాల మొండి వైఖరి, తెర వెనుక చైనా పాత్రను దృష్టిలో ఉంచుకొని మధ్యవర్తిత్వం వహించడానికి భారత్ ముందుకు రాలేదు. అయితే ఇప్పుడు పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం వస్తే మాత్రం భారత్ మరింత చొరవ తీసుకునే అవకాశం లేకపోలేదు.పాకిస్తాన్ ప్రభుత్వ అధికారులు చర్చలకు ముందు ఆశాజనక వ్యాఖ్యలు చేశారు.ఇతరుల కంటే భిన్నంగా తమపై రెండు పక్షాలకూ నమ్మకం ఉందని అన్నారు.అమెరికా ప్రతినిధి బృందం నాయకుడు, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఆశావహంగా ఉన్నప్పటికీ, ఆదివారం రాత్రి వరకు జరిగిన చర్చల అనంతరం, ఎటువంటి ఒప్పందం కుదరలేదని ప్రకటించారు.ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు 1979 విప్లవం తర్వాత ఇరాన్?అమెరికా మధ్య జరిగిన అత్యున్నత స్థాయి చర్చలు"అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ ఎప్పుడూ కఠినమైన భాషను ఉపయోగించారు. ఇరాన్ ఓడిపోయిందని, ఇరాన్ లొంగిపోవాలని ట్రంప్ అన్నారు. వాన్స్ కూడా అదే తరహాలో "తెహ్రాన్ మా షరతులకు అంగీకరించాలి" అని అన్నారు. ఎందుకంటే సంఖ్యలను పరిశీలిస్తే, ఇరాన్ గణనీయంగా సైనికులను కోల్పోయింది. వారి అగ్రనేతలు పలువురు హత్యకు గురయ్యారు" అని లీస్ అన్నారు.అయితే ఇరాన్ అలాంటి హెచ్చరికలకు లొంగే అవకాశం చాలా తక్కువని, లొంగిపోయేందుకు సిద్ధపడి ఇస్లామాబాద్ చర్చలకు రాలేదని డూసెట్ చెబుతున్నారు.తాను ఈ యుద్ధంలో ఓడిపోయాననుకుని ఇస్లామాబాద్‌కు రాలేదు, నిజానికి తాను గెలుస్తున్నానని ఇరాన్ భావిస్తోంది. తనకు బలమైన స్థానం ఉందని నమ్ముతోంది. ఇంకా ప్రతిదాడులు చేస్తూనే ఉంది. హోర్ముజ్ జలసంధిని కూడా వ్యూహాత్మకంగా ఉపయోగించగలిగింది" అని లీస్ వివరించారు.ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల నుంచి కొన్ని సానుకూల సంకేతాలు ఉన్నాయని బ్రిటన్ మాజీ ఇరాన్ రాయబారి నికోలస్ హాప్టన్ భావిస్తున్నారు.''రెండు పక్షాలు ఈ చర్చలను నిర్మాణాత్మకంగా నిర్వహించినట్టుగా కనిపిస్తోంది. రోజులో చాలా సేపు చర్చించారు. ఆ చర్చల్లో సాంకేతిక వివరాలు, అలాగే సాధారణ అంశాలపై కూడా లోతైన చర్చలు జరిగాయి" అని ఆయన అన్నారు.ఇస్లామాబాద్‌లో "గరిష్ఠ డిమాండ్లు" పెట్టుకున్నప్పటికీ, వాటి మధ్య చాలా వ్యత్యాసం ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరుగుతాయని రెండు పక్షాలు భావిస్తున్నట్టుగా ఆయన చెబుతున్నారు."చివరికి ఒప్పందం అంటూ కుదిరితే, అది 2015లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కుదుర్చుకున్న ఒప్పందం కంటే కూడా మరింత సంక్లిష్టంగా, కొత్త అంశాలతో ఉండే అవకాశం ఉంది" అని ఆయన పేర్కొన్నారు.ఈ దఫా చర్చల్లో ఇరాన్ విశ్వాసాన్ని పొందడంలో అమెరికా విఫలమైందని విమర్శిస్తూ, ఇంకా మరిన్ని చర్చలకు అవకాశం ఉందని ఈ చర్చల్లో పాల్గొన్న ఇరాన్ ప్రతినిధి బృందం అధిపతి మొహమ్మద్ గాలిబాఫ్ ట్వీట్ చేసినట్టు నాజీ రాశారు.అలాగే ఇరాన్, అమెరికా ప్రతినిధుల మధ్య పాకిస్తాన్ ద్వారా పరోక్ష చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం లభించింది.అయితే వీటిని అధికారికంగా అమెరికా లేదా ఇరాన్ ధ్రువీకరించలేదు.ప్రస్తుతం వాషింగ్టన్ నుంచి వెంటనే ఉద్రిక్తతలు పెరుగుతాయా అనే ప్రశ్నకు కొంతమంది నిపుణులు లేదు అని సమాధానమిస్తున్నారు. గ్లోబల్ ట్రేడ్‌పై ప్రభావం, నాయకత్వ నిలకడ, యురేనియం నిల్వలు వంటి అంశాల కారణంగా ఇరాన్ ఇంకా అమెరికాపై ప్రభావం చూపే బలమైన స్థితిలోనే ఉందని వారంటున్నారు.బంతి ఇప్పుడు అమెరికా కోర్టులో ఉంది" అని కూడా పేర్కొంది."కఠినమైన ఒత్తిడి ఇరానీయులను తాము తప్పనిసరిగా షరతులు అంగీకరించాల్సిన స్థితికి తీసుకురాలేకపోయిందనే వాదన వినిపిస్తోంది.చర్చలు విఫలమవడంతో ట్రంప్ నేవల్ బ్లాకేడ్‌కు ట్రంప్ సిద్ధమయ్యారు. ఇది జనవరిలో వెనెజ్వెలా మాజీ అధ్యక్షుడు నికొలాస్ మదురోను తొలగించే ముందు కనిపించిన పరిస్థితితో సమానమని అంటున్నాయి.దీనికి సూచనగా.. చర్చలు కొనసాగుతున్న సమయంలోనే హోర్ముజ్ జలసంధిని తెరవడానికి సురక్షిత సముద్ర మార్గం ఏర్పాటు చేయడం గురించి అమెరికా సైనిక ఉన్నతాధికారి ఒకరు ప్రకటన విడుదల చేశారు.ఇది అమెరికా మళ్లీ ఇరాన్‌పై బాంబింగ్ మొదలుపెట్టడంతో జరుగుతుందా అన్నదానిపై స్పష్టత లేదు.మొదటిది, ఇలాంటి యుద్ధాన్ని తిరిగి మొదలుపెడితే అమెరికా ప్రజలకు నచ్చని పరిస్థితి ఏర్పడవచ్చు.దీర్ఘకాలిక యుద్ధం వల్ల దేశంలో పరిస్థితులు ఎలా ప్రభావితమవుతాయో ట్రంప్‌కు తెలుసు. ముఖ్యంగా నవంబర్‌లో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ధరలు ఇంకా పెరిగితే అది రాజకీయంగా సమస్య అవుతుంది.రెండవ విషయం ఏంటంటే ఈ విధానం పనిచేయదు. ఎందుకంటే ఇరాన్ ప్రతిదాడి చేస్తుందని డూసెట్ చెప్పారు.

# నల్లమాస్క్ లతో అర్టిజన్,అన్మాన్ ల నిరసన

### - ఎనిదవ రోజు కోనసాగుతున్న సమ్మె

### - సమ్మె శిబిరం ప్రమాదం లో గాయపడ్డ,మృతుల చిత్రాల ప్రదర్శన



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15 (ప్రజాకలం ప్రతినిధి)

విద్యుత్ శాఖ లో అర్టిజన్, అన్మాన్ గా విధులు నిర్వహిస్తున్న తమకు విధ్యుత్ శాఖ లో ఒకే సంస్థ ఒకే రూలు విధానం అమలుకోసం టివి ఎఈ జెఎసి జగిత్యాల జిల్లా ఇచ్చిన పిలుపు మేరకు కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఎనిదవ రోజుకు చెరింది.బుధవారం మెట్ పల్లి డివిజన్ లోసమ్మెలో భాగంగా కార్మికులు నల్లటి మాస్కులతో మౌన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా సమ్మె శిబిరం లో ఇప్పటివరకు జరిగిన ప్రమాద చిత్రమాలిక దృశ్యల ప్లెక్సీ లను ఎర్పాటు చేసుకున్నరు.ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క కార్మికుడు సమ్మెలోకు రావడం జరిగిందిమని,ప్రధాన సంఘాలైన, ట్రేడ్ యూనియన్ల మద్దతు పూర్తిస్థాయిలో మా కార్మికుల పక్షాన ఉన్నాయని. తీర్చలేని కోరికలు అడగడం లేదని. ఒకే సంస్థ ఒకే రూలు ఉండాలనేదే మా ప్రధమనమైన డిమాండ్, ప్రభుత్వం స్పందించకుంటే, ఉద్యమం తీవ్ర రూపంలో ఉద్యమాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు. మాకు కష్టానికి తగ్గ ఫలితం ఉండాలన్నదే మా దేయంగా ముందుకు వెళుతున్నామన్నారు.మమ్ములను టర్మినేషన్ బెదిరింపులకు లోను చేయకుండా ,మా సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచించాలన్నారు. సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్ కాశెట్టి రాంబాబు, డివిజన్ అడ్వైజర్ తేలు పరమేశ్వర్ ,పాలడుగు రాజు, డివిజన్ చైర్మన్ సామల కోటేశ్వర్, డివిజన్ కో చైర్మన్ పిట్టల మహేష్, డివిజన్ కో కన్వీనర్ పాలడుగు రాజేందర్ ,డివిజన్ అన్మాన్ శ్రీకాంత్, రాజశేఖర్, గణేష్ , శరణ్య, రాధా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ కప్ తో క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందుతుంది

### - యువతను ప్రోత్సహించడానికే కేటీఆర్ ఎల్లప్పుడూ ముందుంటారు

### - వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి, ఏప్రిల్ 15,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎల్లప్పుడూ ముందుంటారని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని నింపేందుకే కేసిఆర్ కప్ – 2026 టోర్నమెంటును నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు అన్నారు. బుధవారం రుద్రంగి మండలంలో కెసిఆర్ కప్ టోర్నమెంటు ఫైనల్లో రుద్రంగి రాయల్స్ జం రుద్రంగి రేబల్స్ జట్లు తలపడగా రుద్రంగి రాయల్స్ విజేతగా నిలిచింది. గెలిచిన టీంకు 50వేల నగదు బహుమతి, రన్నరప్ గా రుద్రంగి రెబల్స్ కు రూ. 20 వేల బహుమతి చల్మెడ చేతుల మీదుగా అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దయ్యాల రాజు రూ. 3వేల నగదు బహుమతి, బెస్ట్ బ్యాట్స్ మెన్ తిరుపతి రూ. వెయి రూపాయల నగదు బహుమతి, బెస్ట్ బౌలర్ దయ్యాల రాజు వెయి రూపాయల నగదు బహుమతిలను అందజేశారు. అలాగే మిగిలిన రెండు జట్ల క్రీడాకారులకు మెడల్స్ ను అందజేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తుచేస్తూ... పార్టీ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా యువతను భాగస్వామ్యం



చేయాలనే ఉద్దేశంతో ఈ టోర్నీని చేపట్టినట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎప్పుడు ముందుంటారని తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా ముగించిన మండల నాయకులకు, టోర్నమెంట్ నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దెగవత్ తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, సీనియర్ నాయకులు మంచే రాజేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు కంటే రెడ్డి, గెంటె ప్రశాంత్, నాగులపల్లి రవి, మణిదీప్, నరేందర్, రాజు, వార్డు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మత్తును వీడండి విజేతలుగా నిలవండి

### పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ - ఘనంగా ప్రారంభమైన మెగా క్రికెట్ టోర్నమెంట్



పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చిన మత్తు వదలండి–మైదానంలోకి రండి అనే నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని, యువతను క్రీడల వైపు మళ్లించే లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ జిల్లా ఇంచార్జి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై,టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యువత మద్యం,గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. క్రీడల్లో రాణించడం ద్వారా జిల్లా మరియు రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు అందుకోవడమే కాకుండా,క్రీడా కోటాలో ఉద్యోగాలను కూడా సాధించవచ్చని, యువత క్రీడలను స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేయాలని కోరారు.అనంతరం ముత్యాల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్యే విజయరమణ రావు సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని,ఇది యువ క్రీడాకారుల నైపుణ్యాన్ని నిరూపించుకోవడానికి ఒక గొప్ప వేదిక అని అన్నారు. యువత డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు,సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లతో పాటు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్,జిల్లా ప్రధాన కార్యదర్శులు గుమ్మడి ప్రసాద్, పిరంగి రాజు,అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎంచర్ల తిరుమలేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆయుబ్ భాయ్,కార్యదర్శులు అభినయ్ గౌడ్,కోడపత్రి మధుకర్,పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రవణ్, మండల అధ్యక్షులు జడల రాజు,సిరిసెటి రాహుల్,ఒర్రె అజయ్ యాదవ్,దేవేందర్ రెడ్డి,రాజ్ కుమార్, వెలిశాల రాకేష్,రాకేష్ యాదవ్,గుర్రాల వాసు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్.. మూడ్రోజుల 'జైలు'

పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్న వారిపై పెద్దపల్లి న్యాయస్థానం కఠిన చర్యలు చేపట్టింది.ఇటీవల పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 33 మందిని బుధవారం స్థానిక కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన సెకండ్ క్లాస్ ఇన్‌చార్జి జడ్జి మంజుల,నిబంధనలు అతిక్రమించిన వారిలో ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనకు చెందిన గడ్డలపల్లి మధుకర్,ధర్మారం మండలం పైడిచింతలపల్లికి చెందిన కూన మహేష్‌లకు మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.మిగతా 31 మందికి కలిపి మొత్తం రూ.44,600 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ



అనిల్ కుమార్ తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను అరికట్టేందుకే తనిఖీలు ముమ్మరం చేశామని,చట్టాన్ని అతిక్రమిస్తే జైలు శిక్ష తప్పదని సీఐ అనిల్ కుమార్ హెచ్చరించారు.

# ఇబ్రహీంపట్నంలో టీబీ పరీక్షలు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15( ప్రజా కలం ప్రతినిధి )

ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు వనజ ఆధ్వర్యంలో టిబి క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరూ తమ బాధ్యత గా కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా డిజిటల్ మొబైల్ ఎక్స్రేమ్షన్ సహాయం తో. 78 మందికి పరీక్షలు నిర్వహించారు. దగ్గు జ్వరం బరువు తగ్గడం ఆకలి లేకపోవడం వంటి టీబీ అనుమానిత లక్షణాలు కలిగిన రోగులను తేమడ పరీక్షలు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశా వర్కర్లు ఎస్ టి ఎస్ ఆంజనేయులు రేడియోగ్రఫరూ వికాస్, డిపిఎం హరీష్, పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మల్లాపూర్ ఏప్రిల్ 15 ( ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ పట్టణంలోని శ్రీ సత్య హాస్పిటల్ సౌజన్యంతో మండలంలోని రేగుంట గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ అందె ఉదయ్ కుమార్, డాక్టర్ చొల్లంగి స్వేత లు సుమారు 150మందికి బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు జరిపి సంబంధిత మెడిసిన్ అందజేసారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఎండ తీవ్రత అధికంగా వున్నందున మద్యాహ్నం సమయంలో బయటకు రాకుడదని వడ దెబ్బ తగలకుండా తగు



జాగ్రత్తలు పాటించాలని శరీరం డిహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లటి, నీడ ప్రదేశంలోకి తీసుకెళ్లాలని, మెలకువలో ఉంటే మజ్జిగ గాని, ఓఆర్ఎస్ ద్రావణం గాని తాగించాలన్నారు. చల్లటి నీటితో ముఖం కడగాలని సకాలంలో ఆసుపత్రికి తరలించాలని అన్నారు. వైద్యానికి రోజురోజుకీ ఖర్చులు పెరుగుతున్న ఈరోజుల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సేవలందించడం పై గ్రామస్థులు అభినందిస్తూ డాక్టర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీట్ల రాజేష్, గనవేని మల్లేష్, కత్తి నరేష్, బైర ఎల్లయ్య, తిప్పవేని సుధాకర్, స్వామి, బైర స్వామి, పొన్నం సంతోష్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్ మాజీ జెడ్పిటీసి అత్త వ్యాల్ల వజ్రమ్మ మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శ

### - పరామర్శించిన బీఆర్ఎస్ ఎండపల్లి మండల పార్టీ నాయకులు



ఎండపల్లి, ఏప్రిల్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామ వాస్తవ్యురాలు వెల్గటూర్ మాజీ జడ్పీటీసీ వ్యాల్లా అనిత దేవేందర్ రెడ్డి అత్తమ్మ వ్యాల్లా వజ్రమ్మ ఇటీ వల అనారోగ్యం తో మరణించగా వారి స్వగ్రామం ముంజపల్లి గ్రామానికి వెల్లిన ఎండపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు వెల్గటూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక–జితేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చేర్మెన్ ఏలేటి కృష్ణారెడ్డి, ఎండపల్లి మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్, ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, పడిదం వెంకటేష్, కోమటిరెడ్డి సంజీవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రియమైన నాన్న.. మా కోసం హెల్మెట్ ధరించు

### - గోదావరిఖనిలో విద్యార్థుల భావోద్వేగ విజ్ఞప్తి

గోదావరిఖని,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) రోడ్డు భద్రత అనేది కేవలం నియమం కాదు,అది ప్రతి కుటుంబం యొక్క క్షేమం అని చాటిచెప్పేలా గోదావరిఖని పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరైవ్ –అలైవ్ ప్రాజెక్టులో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల విద్యార్థులతో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తండ్రులకు రాసిన లేఖలు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ప్రియమైన నాన్నా.రోడ్డుపై ప్రమాదాలు పెరుగుతున్నాయి,మా భవిష్యత్తు కోసం నువ్వు క్షేమంగా ఇంటికి రావాలి. అందుకే నువ్వు తప్పనిసరిగా హెల్మెట్ ధరించు. నాకు,అమ్మకు కూడా హెల్మెట్లు కొనివ్వు అంటూ విద్యార్థులు తమ పోస్ట్ కార్డ్ లేఖల ద్వారా విన్నవించిన తీరు పలువురిని కదిలించింది.అనంతరం విద్యార్థులు,పోలీసులు కలిసి ప్రధాన కూడళ్లలో మానవహారాలు నిర్వహించి ట్రాఫిక్ నిబంధనలపై నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ కేవలం జరిమానాలతోనే మార్పు సాధ్యం కాదని,పిల్లల విజ్ఞప్తితోనైనా తల్లిదండ్రులలో బాధ్యత పెరుగుతుందనే ఉద్దేశంతో ఈ లేఖల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఇదే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై,ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్ మరియు ఆటోల్లో ఓవర్ లోడింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని,ఇప్పటికే పలువురికి చలాన్లు విధించామని హెచ్చరించారు. పాఠశాలల సమీపంలో మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, పిల్లల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు,ఎస్సైలు రమేష్,అనూష మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోచమ్మ గుడికి దారి ఏర్పాటుకు భూమి యజమానికి 18 లక్షల చెక్కును అందజేత

**- ఇచ్చిన మాట ప్రకారం పోచమ్మ గుడికి దారి లేనందున స్వంతం భూమి కొనిచ్చిన పిఎస్ఆర్**

**- వెల్గటూర్ మాజీ ఎంపీపీ పోనుగోటి శ్రీనివాసరావు**



ఎండపల్లి, ఏప్రిల్ 15 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామానికి చెందిన పోనుగోటి శ్రీనివాసరావు పాతగూడూర్ గ్రామ ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతున్నది. ఇచ్చిన మాట ప్రకారం వెల్గటూర్ మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు (బాపు) నేడు పోచమ్మ గుడికి దారి ఏర్పా టుకు బుధవారం రోజున పోను గోటి శ్రీనివాస రావు స్వంత రూపాయలు 18 లక్షల చెక్కును భూమి యజమాని సుంకిశాల శ్రీనివాస్ రావు కు అందజేశారు. ఈ సందర్భంగా పాతగూడూర్ గ్రామ ప్రజలు పొనుగోటి శ్రీనివాస రావు కు గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## గణిత మేధావుల పోటీలో గాయత్రి విద్యార్థుల విజయభేరి

**- రాష్ట్రస్థాయి ర్యాంకుతో పాటు స్వర్ణ పతకాల పంట**

పెద్దపల్లి, ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) అంతర్జాతీయ స్థాయి గణిత ప్రతిభా అన్వేషణ పరీక్షల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి పాఠశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేశారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించి తమ మేధస్సును చాటుకున్నారు. ఈ



పోటీల్లో ఏడవ తరగతి విద్యార్థి ఏ.సాత్విక్ తేజ రాష్ట్రస్థాయిలో 13వ స్థానాన్ని కైవసం చేసుకొని అందరి ప్రశంసలు అందుకున్నాడు. వీరికి తోడుగా వివిధ తరగతులకు చెందిన మరో తొమ్మిది మంది విద్యార్థులు బంగారు పతకాలను, ప్రశంసా పత్రాలను సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. మొదటి తరగతి నుండి డి.శ్రీనికేష్,ఏ.ప్రణవ్,టి.అవ్యాన్ సాయి,కె.వేదశ్రీ విజయం సాధించగా, రెండవ తరగతి నుండి సిహెచ్.సుమతి,మూడవ తరగతి నుండి కె.శ్రీనిత్య,నాలుగవ తరగతి నుండి ఆర్.శివాంశ్,ఐదవ తరగతి నుండి బీ.జశ్వంత్ మరియు ఎనిమిదవ తరగతి నుండి ఎన్.శ్రీహిత స్వర్ణ పతకాలను గెలుచుకున్నారు. ముఖ్యంగా టి.అవ్యాన్ సాయి ఇప్పటివరకు మూడు స్వర్ణ పతకాలు,బీ.జశ్వంత్ రెండు స్వర్ణ పతకాలు సాధించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. విద్యార్థుల అద్భుత విజయాలను పురస్కరించుకొని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అలంకి శ్రీనివాస్,కరస్పాండెంట్ శ్రీమతి రజనీదేవి విద్యార్థులను బంగారు పతకాలు మరియు ధ్రువీకరణ పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ఇటువంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో లోతైన ఆలోచనా శక్తి,విశ్లేషణాత్మక నైపుణ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్, ఉప ప్రధానోపాధ్యాయురాలు ప్రియాంక,గణిత ఉపాధ్యాయురాలు నవ్య,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈ ఫలితాలు గాయత్రి విద్యానికేతన్ విద్యా ప్రమాణాలకు నిలువుటద్దమని వారు ఆనందం వ్యక్తం చేశారు.

## శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు చేతుల మీదుగా..**

**- మర్యాదపూర్వకంగా కలిసి 5వ వార్డు సభ్యుడు తిర్రి అశోక్ గౌడ్**






మల్హర్, ఏప్రిల్ 15 ప్రజాకలం ప్రతినిధి...

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలో నిర్వహించిన శ్రీపాద రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేయడానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తాడిచెర్ల 5వ వార్డు సభ్యుడు తిర్రి అశోక్ గౌడ్, శ్రీను బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా వార్డు సభ్యుడిగా ఎన్నికైన అశోక్ గౌడ్, శ్రీను బాబును శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు, పలువురు కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడువు లోగా పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - జూన్ నాటికి తహసీల్దార్ కార్యాలయాలు సిద్ధం చేయాలి**

**మే 15లోగా అంగన్వాడీ మరమ్మత్తులు పూర్తి**

పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని విద్యా సంస్థల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,నూతన తరగతి గదుల నిర్మాణం,మౌలిక వసతుల ఏర్పాటును వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల పనులను జూన్ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావా



లని,ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. పనుల వేగవంతం కోసం అవసరమైతే అదనపు షిఫ్టులు ఏర్పాటు చేయాలని,రాత్రివేళల్లో కూడా లైటింగ్ సదుపాయాలతో పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే,జిల్లాలో చేపట్టిన అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు పనులను మే 15లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈఈ పీఆర్ శంకరయ్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి విడుదలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్**

**- 8వ విడతగా ఏప్రిల్ 15 నుండి 5 రోజుల పాటు నీటి సరఫరా**



పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు,పెద్దపల్లి జిల్లా పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా డి-83,డి-86 కాలువలకు సాగునీటిని విడుదల చేసినట్లు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇది చివరి విడత 8వ విడత నీటి విడుదల ఏప్రిల్ 15 నుండి వరుసగా 5 రోజుల పాటు సాగునీరు అందిస్తామని,వివిధ మండలాల రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ముఖ్యంగా మొక్కజొన్న,ఆలస్యంగా వేసిన వరి పంటలను కాపాడేందుకు ఈ తడిని విడుదల చేయడం జరుగుతుందని, మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,చీఫ్ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు,రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రైతుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,నీటి విడుదల కోసం ప్రత్యేక కృషి చేశారని తెలిపారు. సాగునీరు కాలువల చివరి ఆయకట్టు వరకు చేరేలా ఇరిగేషన్ శాఖ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటారని,నీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షక ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్,పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ అధికారి సమన్వయం చేసుకుంటూ, కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని రైతులు పొదుపుగా,క్రమ పద్ధతిలో తమ పొలాలకు ఉపయోగించుకోవాలని,నీటి విడుదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించి,పంటలను సమృద్ధిగా పండించుకోవాలని జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాలికలకు పాలిటెక్నిక్ ప్రవేశాల ఆహ్వానం

**- జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు**

పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్‌లోని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా టెక్నికల్ శిక్షణా సంస్థలో 2026-2027 విద్యా సంవత్సరానికి గానూ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికలు,పాక్షిక అనాథలు,నిరుపేద బాలికలు,అక్రమ రవాణాకు గురైన బాధితులు,దివ్యాంగ బాలికలు,పదవ తరగతి పూర్తి చేసిన అర్హులైన బాలికలు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ సెమీ కండక్టర్ టెక్నాలజీ,డిప్లొమా ఇన్ ల్యాండ్ స్కేప్ 3 సంవత్సరాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని,




కులం,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అనాథలకు మినహాయింపు, మరణ ధ్రువీకరణ పత్రం అనాథలకు మాత్రమే, బోనఫైడ్,స్టడీ సర్టిఫికేట్లు, 2పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాలతో జతచేసి మే 25 లోపు పెద్దపల్లి పట్టణంలోని కోర్టు సమీపం లోని బాల రక్ష భవన్ కార్యాలయంనందు సమర్పించాలని,ఎంపికైన విద్యార్థినులకు ఉచిత విద్య,వసతి కల్పించబడుతుందని,పూర్తి వివరాలకు 9966676181, 6300398362 నంబర్లను సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత పాటించాలి



**ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి**

గొల్లపల్లి ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి

గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా బుధవారం "ప్రాణాలతో సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకోవడం" అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో విద్యార్థులతో రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని,కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు పెట్టుకోవాలని మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించి వాహనాలు జాగ్రత్తగా నడపాలని వాహనాలను అధిగమించే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని అంచనా వేసి దాటవేయలనీ మితిమీరిన వేగంతో వెళ్లి ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దని సూచించారు. తల్లి తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సర్పంచ్ తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు మహిళలను సభ్యులుగా నియమించారు. పాఠశాలలో గోడకు "సురక్షిత పాఠశాల" అనే పోస్టర్ ను అంటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి తిరుపతి పాఠశాల హెచ్ ఎం లక్ష్మి భాయి ఉపాధ్యాయులు , ఆశా వర్కర్లు , కానిస్టేబుల్ వేణు, గట్ల స్రవంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్హార్ మండల స్థాయి గ్రామ సభ

**- ఇంచార్జీ ఎంపీడీఓ శ్రీ రాంమూర్తి...**

మల్హర్, ఏప్రిల్ 15 ప్రజాకలం ప్రతినిధి...

మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్లలోని రైతు వేదిక నందు నేడు గురువారం "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక'లో భాగంగా మండల స్థాయి గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపిడిఓ శ్రీరామూర్తి బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సందేశాన్ని వినిపించడంతో పాటు, రైతు భరోసా మరియు ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడిస్తామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎస్ హెచ్ జీ సంఘాల సభ్యులు, ఎన్జీవోలు, అధికారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## 17న పెద్దపల్లిలో భారీ ఉద్యోగ మేళా నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 17న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ డ్రైవ్‌లో ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని, ఈ నెల 17న శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్, పెద్దపల్లి బస్టాండ్



సమీపంలో గల టాస్క్ సెంటర్ లో డిప్లొమా,ఐటీఐ,ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలకు అర్హులని,ఈ డ్రైవ్‌లో ఏజే సొల్యూషన్,వార్క్‌స్ ఈవీ మోటార్స్,మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు పాల్గొని,ఇంటర్వ్యూల నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట రెండు సెట్ల లేటెస్ట్ రెజ్యూమ్,అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రస్‌లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని,నిర్ణీత సమయం కంటే ముందుగానే వేదికకు చేరుకోవాలని,జిల్లాలోని అర్హత కలిగిన యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని,మరిన్ని వివరాల కోసం పెద్దపల్లిలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) భూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో పలు వ్యవసాయ భూములను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూభారతి లోని ఆన్లైన్ పెండింగ్ లు త్వరతి గతిన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాముడు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చుట్టూ 'సజ్జద్' కోట

**- మాజీ సర్పంచ్ సజ్జద్ వైఖరిపై బొంకూరి కైలాసం ధ్వజం**

పెద్దపల్లి,ఏప్రిల్ 15:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తలకు అవమానం జరుగుతోందని,కొందరు నాయకులు తమ స్వార్థం కోసం గోడలా మారి ఎంపీని కలవనీయకుండా అడ్డుకుంటున్నారని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు. తురకల మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఈ మేరకు బుధవారం



ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొంకురి కైలాసం మాట్లాడుతూ మంగళవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరించారు. ఎంపీ వంశీకృష్ణను కలిసేందుకు ఉదయం 7 గంటల నుండే అంబేద్కర్ విగ్రహం వద్ద వేచి చూస్తున్న తనను,సజ్జద్ కావాలనే అడ్డుకున్నారని ఆరోపించారు. కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఎంపీ చేత పూలమాల వేయించి వెంటనే పంపించివేయడం తనను ఎంతగానో కలచివేసిందని అన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో మాదిగ సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ ఉన్నప్పటికీ, వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా 30 మందితో కమిటీగా ఏర్పడి పనిచేశానని,సొంత సామాజిక వర్గం వారిని కాదని మాల సామాజిక వర్గానికి చెందిన వంశీకృష్ణ కి అండగా నిలిచిన మొట్టమొదటి వ్యక్తిని తానేనని,మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబంపై ఉన్న గౌరవంతోనే తాను పనిచేశానని. కానీ నేడు అదే మాదిగ కులస్తుల ముందు నన్ను అవమానించడం ఎంతవరకు సమంజసం అని కైలాసం ప్రశ్నించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ యువ నాయకుడిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించాలని కోరుకుంటున్నానని,అయితే సజ్జద్ వంటి వారు తమ స్వార్థం కోసం నాయకులను ప్రజల నుంచి వేరు చేస్తున్నారని విమర్శించారు. నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలను దూరం చేస్తే పార్టీ నష్టపోతుందని,తనకు జరిగిన అవమానం మరెవ్వరికీ జరగకూడదని ఆయన పేర్కొన్నారు. అన్ని కులాల వారు ఇలాంటి స్వార్థపరుల తీరుపై అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## మంత్రి శ్రీధర్ బాబు స్వగ్రామంలో కలిసిన కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ

మల్హార్, ఏప్రిల్ 15 ప్రజాకలం ప్రతినిధి : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తన స్వగ్రామమైన ధన్వాడ పర్యటనలో భాగంగా, బుధవారం కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని తాడిచెర్ల మానేరు బ్రిడ్జి వద్ద నుంచి కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధి గల నాగులమ్మ వరకు బీటి రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినందుకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కుటుంబ సభ్యులను కలిసిన అనంతరం, కొయ్యూరు గ్రామానికి సంబంధించిన పలు పెండింగ్ అభివృద్ధి పనులు,



మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రితో చర్చించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఏప్రిల్ 20లోపు పట్టాదార్ పాస్‌బుక్‌తో మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ ఏప్రిల్ 15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

రాబోయే ఖరీఫ్ సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతుల సంక్షేమం కోసం మొబైల్ నంబర్ల నవీకరణ ప్రక్రియను రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపట్టిందని



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ప్రస్తుతం గ్రామాల వారీగా రైతుల పట్టాదార్ పాస్‌బుక్‌లను వారి ప్రస్తుత మొబైల్ నంబర్లతో అనుసంధానించే కార్యక్రమం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ కోసం యాప్ వినియోగం, ప్రభుత్వ రాయితీలు, ఇతర వ్యవసాయ సేవలు పొందేందుకు ఈ మొబైల్ నంబర్ అనుసంధానం తప్పనిసరి అని స్పష్టం చేశారు.

ఈ ప్రక్రియలో భాగంగా రైతులందరూ తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులను (ఏఇఓ)సంప్రదించి తమ పట్టాదార్ పాస్‌బుక్ వివరాలు, మొబైల్ నంబర్‌ను ధృవీకరించుకోవాలని కలెక్టర్ సూచించారు. మొబైల్ నంబర్ నమోదు సమయంలో వచ్చే ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తి చేయబడుతుందని తెలిపారు.గతంలో తప్పుగా నమోదైన మొబైల్ నంబర్లను సవరించుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. అలాగే రైతు రిజిస్ట్రీలో పేరు లేని వారు వెంటనే తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.మొబైల్ నంబర్ల అప్‌డేటింగ్ ప్రక్రియకు ఏప్రిల్ 20, 2026 తుది గడువు కాగా, అందరూ నిర్ణీత సమయంలోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## వరంగల్‌లో మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నిపుణుల ప్రెస్ మీట్



హనుమకొండ ఏప్రిల్ 15 ప్రజా కలం ప్రతినిధి

మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన నిపుణులు మెడికవర్ హాస్పిటల్స్,వరంగల్‌ను సందర్శించి క్యాన్సర్‌పై అవగాహన కల్పించే ఉద్దేశంతో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్యాన్సర్ చికిత్సలో తాజా అభివృద్ధులు,ఆధునిక సాంకేతికతలు మరియు సమగ్ర వైద్య విధానాలపై వివరించారు.క్యాన్సర్ అనగానే భయపడే పరిస్థితి ఇప్పటికీ సమాజంలో కనిపిస్తున్నప్పటికీ, ఆధునిక వైద్య సాంకేతికతలతో ఇప్పుడు ఈ వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించడం,చికిత్స చేయడం సాధ్యమవుతోందని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు తెలిపారు. "క్యాన్సర్ చికిత్సలో తాజా అభివృద్ధులు,ప్రెసిషన్ థెరపీలు మరియు సమగ్ర వైద్య విధానాలు"అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో రేడియేషన్ ఆంకాలజిస్టు డా.కంద్ర ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక రేడియేషన్ పద్ధతులు అత్యంత ఖచ్చితత్వంతో పనిచేస్తూ,కేవలం క్యాన్సర్ కణాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటాయని,దీనివల్ల ఆరోగ్యకర కణజాలానికి నష్టం తగ్గుతుందని చెప్పారు.తద్వారా రోగులు తక్కువ దుష్ప్రభావాలతో వేగంగా కోలుకునే అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు.మెడికల్ ఆంకాలజిస్టు డా. ఏ.వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రస్తుతం క్యాన్సర్ చికిత్స వ్యక్తిగత వైద్య విధానాల వైపు వేగంగా మారుతోందని, ప్రతి రోగి శరీర నిర్మాణం, వ్యాధి దశను బట్టి ప్రత్యేకంగా చికిత్సను రూపొందిస్తున్నామని వివరించారు.ఈ విధానం ద్వారా చికిత్స ఫలితాలు మరింత మెరుగవుతున్నాయన్నారు.నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం, తెలంగాణలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. జీవనశైలి మార్పులు,ఆలస్యంగా పరీక్షలు చేయించుకోవడం, అవగాహన లోపం వంటి కారణాలు ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి.అయితే ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స ప్రారంభిస్తే, క్యాన్సర్‌ను విజయవంతంగా ఎదుర్కొనవచ్చని వారు స్పష్టం చేశారు.అదేవిధంగా,మల్టీడిసిప్లినరీ విధానం ద్వారా ఆంకాలజిస్టులు, రేడియాలజిస్టులు,సర్జన్లు మరియు ఇతర నిపుణులు కలిసి ప్రతి రోగికి సమగ్ర చికిత్సను అందిస్తున్నారని తెలిపారు.వరంగల్ వంటి నగరాల్లో కూడా అత్యాధునిక క్యాన్సర్ చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడం,ప్రజల్లో అవగాహన పెంచడం మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ఎస్సై షేక్ జుబేర్



తానూర్, ఏప్రిల్ 15 (ప్రజా కలం):

మండల కేంద్రమైన తానూర్‌లో 'అరైవ్ అలైవ్' వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ట్రాఫిక్ అవగాహన సదస్సును నిర్వహించారు, స్థానిక ఎస్సై షేక్ జుబేర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై సమగ్ర అవగాహన కల్పించారు, ముఖ్యంగా హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, దానిని ధరించే విధానాన్ని ఎస్సై ప్రాక్టికల్‌గా చూపించారు, అనంతరం బస్టాండ్ చౌక్ వద్ద విద్యార్థులతో కలిసి భారీ మానవహారం నిర్వహించారు, రహదారి నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తామని విద్యార్థులచే ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు, ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు వాగ్దేవి, వివేకానంద,వాసవి,డిస్కవరీ డ్రీమ్స్, ఆర్యభట్ట పాఠశాలల ప్రిన్సిపాల్స్ కిరణ్మాయి, విశాంత్, లక్ష్మణ్, పెంటాజీ, హన్మండ్లు, ఇతర ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ప్రతిభ

**జిల్లా కలెక్టర్‌కు అధికారుల అభినందన**



నిర్మల్ ఏప్రిల్ 15 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో నిర్మల్ జిల్లా విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరచడంతో, పలువురు అధికారులు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవను మర్యాదపూర్వకంగా కలిశారు.బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి పూల మొక్కలను అందజేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహం అందించినందుకు కలెక్టర్‌కు అధికారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమిష్టి కృషి ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ ఫలితాలు అందరి కృషి ఫలితమని, రానున్న రోజుల్లో మరింత కష్టపడి జిల్లాను విద్యారంగంలో ముందువరుసలో నిలపాలని సూచించారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

నిర్మల్, ఏప్రిల్ 15(ప్రజా కలం జిల్లా ప్రతినిధి):

జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల ప్రధాన కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.

ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం, తన ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 20వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్న 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు పూటలా పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లాలో 1035 మంది పదవ తరగతి, 821 ఇంటర్, మొత్తం కలిపి 1856 మంది విద్యార్థులు, 5 ఎస్ ఎస్ సి, 4 ఇంటర్, మొత్తం 9 పరీక్ష కేంద్రాలలో ఓపెన్ పరీక్షలు రాయనున్నట్లు వివరించారు.

అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాసేలా తగిన ఫర్నిచర్, తాగునీరు, నిరంతరాయ



విద్యుత్ సరఫరా, తదితర వసతులు ఉండాలన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య సిబ్బందితో కూడిన అత్యవసర వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన అత్యవసర మందులు, ఓఆర్ఎస్ పొట్లాలు అందుబాటులో ఉంచాలన్నారు. దూర ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైకు ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు.

ఈ సమావేశంలో డిఈఓ భోజన్న, డిఐఈఓ పరుశురాం, తపాలా శాఖ ఇన్స్ పెక్టర్, ఎసిజిఈ పరమేశ్వర్, ఆర్టీసీ, వైద్య శాఖల అధికారులు రమేష్, సౌమ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవలో సదర్ శ్రీను

**- దేవాలయ సన్నిధిలో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు**

**- 65 వేల సొంత ఖర్చులు వెచ్చించిన వైనం**

**- సదర్ శ్రీను సేవల పట్ల సర్వత్ర హర్షం**




నందిగామ ఏప్రిల్ 15 (ప్రజా కలం):ప్రతినిధి సేవల్లో క్రాంతి కిరణంగా మరోసారి నందిగామ మండల కేంద్రానికి చెందిన, జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను) వెలుగొందారు. బుధవారం గురు స్వామి గిరీష్ నాయర్ సమక్షంలో పూజలు అనంతరం సుమారు రూ.65 వేల సొంత ఖర్చులు వెచ్చించి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మానవసేవయే మాధవసేవగా ఎంచుకొని సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్న సదర్ శ్రీనును నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల బాల్ రెడ్డి, ఆలయ ట్రెజరర్ ఎదిరె శ్రీకాంత్ గౌడ్, కుమార్ గౌడ్, బి కృష్ణ యాదవ్, బి జంగయ్య గౌడ్, వార్డు సభ్యుడు కిట్టు, పలువురు పుర ప్రముఖులు అభినందించారు.

## ఎస్సీలపై సుప్రీంకోర్టు తీర్పు పునః పరిశీలించుకోవాలి



**- టీసీసీ వ్యవస్థాపకులు డేవిడ్ సుదర్శనం**

తల్లాడ, ఏప్రిల్ 15 (ప్రజా కలం న్యూస్):ఎస్సీలు క్రిస్టియన్లుగా మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని సుప్రీంకోర్టు ప్రకటించిందని, ఆ తీర్పును కోర్టు మరలా పునఃపరిశీలించుకోవాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎం. సుదర్శనం ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వెళ్తున్న ఆయన మార్గ మధ్యలో తల్లాడలో కొద్దిసేపు ఆగి విలేకరులతో మాట్లాడారు. మతాలు, కులాలు వేరని, మత మార్పిడి జరిగిన దళితులు దళితవాడల్లోనే ఉంటున్నారని, వారి స్థితిగతులు కూడా అలాగే ఉంటాయన్నారు. ప్రజాస్వామ్యంలో దళితులు ఏ మతాన్ని స్వీకరించిన వారిని దళితుల గానే చూడాలని, వారికి రావాల్సిన రాయితీలను ప్రభుత్వాలు యథావిధిగా అమలు చేయాలని కోరారు. జిల్లాలో, మండల కేంద్రాల్లో కమ్యూనిటీ హాల్లు నిర్మించాలని, క్రిస్టియన్లకు స్మశాన వాటికకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీసిసి జిల్లా బాధ్యులు నిరీక్షణ రావు, జి. బాబురావు, కే. ఇశ్రాయేలు, జి. యాకోబు, జైపాల్ ఉన్నారు.

## మహమ్మద్ జావేద్ మృతి పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి

**- నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని ప్రకటన**

ఖమ్మం ఏప్రిల్ 15( ప్రజా కలం న్యూస్) ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జావిద్ మృతి

**- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**



ఖమ్మం ఏప్రిల్ 15( ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు,పీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ ఆకాల మరణం పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు..ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ..కాంగ్రెస్ పార్టీ నాయకుడిని మాత్రమే కాదు...నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను. కాంగ్రెస్ పార్టీకి,వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది" అని ఆవేదన వ్యక్తం చేశారు...కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రాయల నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## జావేద్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**- మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**

వైరా, ఏప్రిల్ 15 (ప్రజా కలం న్యూస్): సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఖమ్మం పట్టణ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమైన విషయమని, వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు 7సంవత్సరాలు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరించి అప్పటి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

## దళిత రత్న అవార్డు... ఖమ్మం పగిడి ముక్కుల విజయ్ కుమార్‌కు ఘన సత్కారం



ఖమ్మం ఏప్రిల్ 15( ప్రజా కలం న్యూస్)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంగా రవీంద్రభారతిలో జరిగిన ఘన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా, ఐదవ డివిజన్ కానాపురం ప్రాంతానికి చెందిన పగిడి ముక్కుల విజయ్ కుమార్‌కు 'ప్రతిష్టాత్మక దళిత రత్న' అవార్డును ప్రదానం చేశారు. ప్రభుత్వ ఉత్సవాల కమిటీ చైర్మన్ సుదర్శన్, కో-చైర్మన్ శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ ఉత్సవంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపకులు జన్ను కనకరాజు, టీఎంహెచ్డి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్‌లు అవార్డు అందజేశారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతర కృషి, సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో సేవలు అందించినందుకు విజయ్ కుమార్‌ను కమిటీ ఎంపిక చేసింది.సందర్భంగా మాట్లాడిన నాయకులు విజయ్ కుమార్ సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. పగిడి ముక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ, "ఈ గౌరవం నా బాధ్యతలను మరింత పెంచింది. అంబేద్కర్ ఆశయాల మార్గంలో బలహీన వర్గాల కోసం పోరాటం, సేవలు కొనసాగిస్తాను. నాపై నమ్మకానికి కృతజ్ఞతలు" అని తెలిపారు.

## అగ్నిమాపక వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించిన భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు ఏప్రిల్ 15( ప్రజాకలం న్యూస్ ) కూసుమంచి మండల కేంద్రంలోని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అగ్నిమాపక అధికారులు వేసవికాలంలో ప్రజలకు ప్రమాదాల నివారణ పై ఈనెల 14 వ తారీకు నుండి 20వ తారీకు వరకు అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వారు రూపొందించిన గోడపత్రికను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాల ఇంచార్జ్ శ్రీ భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు కూసుమంచి మండల మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు శ్రీ బజ్జూరి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో సీపీఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ దుర్మరణం

**సంతాపం తెలిపిన వివిధ పార్టీల నాయకులు**

తల్లాడ ఏప్రిల్ 15 ( ప్రజా కలం న్యూస్):

సీపీఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ (48) బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. తల్లాడలోని తన ఇంటి వద్ద నుండి మామిడితోట పనుల నిమిత్తం నరసింహారావుపేట ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఆ గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఆగి ఉన్న ఆయనను వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ కొద్ది దూరంలో పడిపోవడంతో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్, తాటి వెంకటేశ్వరావు, దండు అదినారాయణ, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఎబు, యామల గోపాలరావు, తమ్మిసెట్టి వెంకటేశ్వర్లు, రాంబాబు ఆయన పార్థేవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, షేక్ ఈసూబ్, చల్ల నాగులు, సరికొండ శ్రీనివాసరాజు, గుంటుపల్లి వెంకటయ్య, రాయల నరసింహారావు, తమ్మిశెట్టి నరసింహారావు, గోపాల్ రెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, నరసింహారావు, సిపిఎం నాయకులు నరేష్, తదితరులు నివాళులు అర్పించారు. తొలుత తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీతో కన్నీటి వీడ్కోలు పలికారు. జిల్లాలోని వివిధ పార్టీల నాయకులు హాజరై ఆయనకు కడసారి వీడ్కోలు పలికారు. ప్రైవేట్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ సభ్యుడుగా ఉండటంతో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.



## మరో సారి త్రిష వార్తల్లోకి ..ఇంకో కొత్త లిస్ట్ వైరల్!

చెన్నైలో సెలబ్రిటీల నివాసాలే లక్ష్యంగా బాంబు బెదిరింపుల పర్వం కొనసాగుతోంది. తాజాగా నటి త్రిష నివాసంలో బాంబు ఉందంటూ డీజీపీ కార్యాలయానికి అందిన ఈమెయిల్ పోలీసులను పరుగులు పెట్టించింది. గతంలో సూపర్ స్టార్ రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు కూడా ఇలాంటి ఫేక్ బెదిరింపులు వచ్చిన తరుణంలో, ఇప్పుడు త్రిష ఇంటిని టార్గెట్ చేయడం తమిళనాట హాట్ టాపిక్‌గా మారింది. అసలు ఈ బెదిరింపుల వెనుక ఉన్న ఆకతాయిల ఉద్దేశం ఏంటి? పోలీసులు జరిపిన సోదాల్లో ఏం తేలింది? ఆ వివరాలు చూద్దాం.. త్రిష నివాసంలో బాంబు కలకలం.. పోలీసుల సోదాలు: చెన్నైలోని త్రిష నివాసంలో పేలుడు పదార్థాలు అమర్చినట్లు ఉదయం 9:30 గంటలకు అధికారులకు ఈమెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన తేనాంపేట పోలీసులు, బాంబు స్క్వాడ్‌తో కలిసి ఆమె ఇంటిని చుట్టుముట్టారు. గంటల తరబడి అణువణువూ గాలించినా ఎక్కడా ఏమీ దొరకకపోవడంతో అది 'ఫేక్ బెదిరింపు' అని నిర్ధారించారు. త్రిష ఇంట్లో లేని సమయంలో ఇలాంటి ఘటన జరగడం, పైగా ఈ ఏడాదే ఇది రెండోసారి కావడంతో ఆమె అభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హవా గతంలో రజనీకాంత్, ధనుష్ ఇళ్లకు కూడా..: ఇలాంటి బాంబు బెదిరింపులు తమిళనాట కొత్తేమీ కాదు. గతంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నివాసం ఉన్న పోయెస్ గార్డెన్, అలాగే హీరో ధనుష్ ఇంటికి కూడా ఇలాంటి ఫేక్ ఈమెయిల్స్, కాల్స్ వచ్చిన సందర్భాలు ఉన్నాయి. అప్పట్లో కూడా పోలీసులు ఇలాగే పరుగులు తీసి సోదాలు జరిపి, చివరకు అవి ఆకతాయిల పనేనని తేల్చారు. ఇప్పుడు మరోసారి త్రిష ఇంటిని ఆ లిస్టులో చేర్చడం చూస్తుంటే, కేవలం భయాందోళనలు సృష్టించడానికే ఎవరో పక్కా ప్లాన్‌తో ఈ పని చేస్తున్నట్లు అర్థమవుతోంది. వరుసగా సెలబ్రిటీల ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటున్న ఈ ఈమెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయి? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఏ ఐపీ అడ్రస్ ద్వారా ఈ మెయిల్ పంపారో గుర్తిస్తే అసలు సూత్రధారులను పట్టుకోవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇక పోలీసు యంత్రాంగాన్ని పక్కదారి పట్టిస్తూ, సెలబ్రిటీలను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. అప్రమత్తంగా ఉన్న పోలీసులు: ప్రస్తుతానికి త్రిష నివాసం వద్ద పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. త్రిష ప్రస్తుతం తన సినిమాలతో బిజీగా ఉన్న తరుణంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురవ్వడం కలవరపెడుతోంది. అయితే, పోలీసులు నిరంతరం నిఘా ఉంచామని, సెలబ్రిటీల ఇళ్ల వద్ద భద్రతను మరింత కఠినతరం చేశామని వెల్లడించారు. ఇక ఆకతాయిలు చేసే ఇలాంటి ఫేక్ కాల్స్, ఈమెయిల్స్ వల్ల సమయం, శ్రమ వృథా అవుతున్నాయని, వీటిపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## ఖుషీ కపూర్ భుజాలపై శ్రీదేవి లెగసీ బరువు

భారతీయ సినిమా చరిత్రలో శ్రీదేవి అనే పేరు ఒక లెజెండ్‌గా నిలిచిపోయింది. ఆమె యాక్టింగ్, స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషన్స్ ను పలికించే తీరు.. ఇవన్నీ కలిపి ఒక అజరామరమైన వారసత్వాన్ని నిర్మించాయి. అయితే అదే వారసత్వం ఇప్పుడు ఆమె కూతుర్లైన జాన్వీ కపూర్, ఖుషి కపూర్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా మారింది. జాన్వీ ఇప్పటికే కొన్ని సినిమాల ద్వారా తన యాక్టింగ్ ను నిరూపించుకునే ప్రయత్నం చేస్తోంది. కానీ ఇంకా ఆమెను టాప్ లీగ్‌లో నిలబెట్టే ఒక సూపర్ హిట్ కోసం ఎదురుచూస్తోంది. మరోవైపు ఖుషీ కపూర్ కెరీర్ ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. ది ఆర్చీస్, లవ్‌యాపా, నాదనియాన్ లాంటి ప్రాజెక్టులు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడం ఆమెకు ఒక మైనస్‌గా మారింది. ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద, ప్రేక్షకుల మనసుల్లోనూ పెద్దగా ముద్ర వేయలేకపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఖుషీకి ఇప్పుడు పెద్ద అవకాశంగా మారుతోంది మామ్2. ఇది కేవలం మరో సినిమా మాత్రమే కాదు, ఇదొక ఎమోషనల్ జర్నీ. ఎందుకంటే మామ్ సినిమా శ్రీదేవి కెరీర్‌లో అత్యంత గుర్తింపు పొందిన సినిమాల్లో ఒకటి. ఆ సినిమాలో ఆమె నటనకు నేషనల్ అవార్డ్ రావడం ఈ ప్రాజెక్ట్‌కు మరింత ప్రాముఖ్యత తీసుకొచ్చింది. అందుకే మామ్2పై అంచనాలు సహజంగానే భారీగా ఉన్నాయి. అయితే ఈ సినిమా ఖుషీ కపూర్‌కు గేమ్ ఛేంజర్ అవుతుందా అనే ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఒకవైపు ఇది తల్లి లెగసీని కొనసాగించే అవకాశం కాగా, మరోవైపు అదే లెగసీ ప్రెజర్‌గా మారే ప్రమాదం కూడా ఉంది. ఫ్యాన్స్ ఈ సినిమాను ఒక ట్రిబ్యూట్‌గా చూస్తుండగా, సాధారణ ప్రేక్షకులు మాత్రం కంటెంట్, నటన ఆధారంగానే తీర్పు ఇవ్వబోతున్నారు. ఇక్కడే స్టార్ కిడ్స్ జం టాలెంట్ అనే చర్చ మళ్లీ ముందుకు వస్తోంది. ఖుషీ, జాన్వీ ఇద్దరూ మంచి అవకాశాలు పొందినా, ఇప్పటివరకు స్ట్రాంగ్ ఇంపాక్ట్ ఇవ్వలేకపోయారనే విమర్శలున్నాయి. కేవలం బ్యాక్‌గ్రౌండ్‌తో కాకుండా, టాలెంట్‌తోనే నిలబడాల్సిన అవసరం ఉందని ఇండస్ట్రీ స్పష్టంగా చెబుతోంది. ఈ నేపథ్యంలో బోనీ కపూర్ పాత్ర కీలకంగా మారింది. ఆయన మామ్ 2ను కూతురి కెరీర్‌కు మైలురాయిగా మార్చాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇదొక సేఫ్, ఎమోషనల్ సబ్జెక్ట్ ద్వారా ఖుషీని నిలబెట్టే ప్రయత్నమా? లేక పెద్ద రిస్క్ తీసుకుంటున్నారా అనేది సినిమా రిలీజ్ తర్వాతే స్పష్టమవుతుంది. మొత్తానికి మామ్ 2 కేవలం ఒక సీక్వెల్ కాదు, ఇదొక లెగసీ పరీక్ష. ఖుషీ కపూర్ ఈ అవకాశాన్ని ఎలా ఉపయోగించుకుంటుందన్న దానిపైనే ఇప్పుడు అందరి దృష్టి. ఈ సినిమా సక్సెస్ సాధిస్తే ఆమె కెరీర్‌కు కొత్త దారి తెరుచుకుంటుంది. లేకపోతే, లెగసీ ప్రెజర్ మరింత భారంగా మారే అవకాశం ఉంది.



## నుష్రత్ గ్లామర్ షో.. నెటిజన్లు మెస్మరైజ్!



బాలీవుడ్ బ్యూటీ నుష్రత్ భరుచా సోషల్ మీడియాలో మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తన గ్లామర్ అండ్ యాక్టింగ్‌తో బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు అందరినీ ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ, తాజాగా షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. గోల్డెన్ కలర్ డ్రెస్సులో అదిరిపోయే పోజులిస్తూ కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, సోషల్ మీడియా ద్వారా అభిమానులకు టచ్‌లో ఉంటూ తన లేటెస్ట్ గ్లామర్ మెరుపులను పంచుకుంటోంది భామ. ఆ విశేషాలు చూద్దాం.. తాజాగా నుష్రత్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని హాట్ ఫోటోలను షేర్ చేసింది. గోల్డెన్ కలర్ డ్రెస్సులో తళతళ మెరిసిపోతూ తన యద అందాలను ఆరబోసింది. ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఫిదా అయిపోతున్నారు. "నుష్రత్ అందం అదిరిపోయింది", "గోల్డెన్ గర్ల్" అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సోషల్ మీడియాలో కొన్నిసార్లు ట్రోల్స్ ఎదుర్కొన్నప్పటికీ, వాటన్నింటినీ లైట్ తీసుకుంటూ తన గ్లామర్ షోతో నెట్టింట ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటోంది ఈ ముద్దుగుమ్మ. మొత్తానికి నుష్రత్ భరుచా షేర్ చేసిన ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన గ్లామర్ మరియు స్టైలిష్ లుక్స్‌తో నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. కెరీర్ పరంగా విభిన్న ప్రాజెక్టులతో దూసుకుపోతున్న ఈ బ్యూటీ, ఇలాంటి ఫోటో షూట్స్‌తో తన ఫాలోయింగ్‌ను మరింత పెంచుకుంటోంది. ఇక రాబోయే రోజుల్లో మరిన్ని ఇంట్రెస్టింగ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. నుష్రత్ గ్లామర్ మెరుపులు ఇలాగే కొనసాగాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు.

## జాన్వీ న్యూ లుక్



నేటితరం కథానాయికల్లో జాన్వీ కపూర్ ఒక తిరుగులేని షో స్టాపర్ గా దూసుకుపోతోంది. ఫ్యాషన్ సెన్స్ విషయంలో ఈ బ్యూటీని కొట్టేవాళ్లే లేరని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైట్ అండ్ వైట్ ఫ్రాక్ లుక్ లో జాన్వీ ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా బ్యాక్‌లెస్ ఫోజులతో కుర్రకారులో గుబులు పుట్టిస్తోంది. పట్టీల ఫ్రాకులో జాన్వీ నడుము మడతలు నిజంగా గుబులు పుట్టిస్తున్నాయి.. జాన్వీ ఫోజులు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. కెరీర్ ప్రారంభంలో ధడక్ సినిమాతో వెండితెరకు పరిచయమైనప్పుడు జాన్వీ నటన లుక్స్ గురించి నెగటివ్ కామెంట్స్ చేసిన వారు కూడా ఇప్పుడు తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌కి ఫిదా అయిపోతున్నారు. కాలక్రమేణా గ్లామర్‌ను మెరుగుపరుచుకుంటూ ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. బికినీలో ఘాటైన పోజులు ఇచ్చినా.. స్విమ్ సూట్‌లో మెరిసినా లేదా స్టైలిష్ బ్లేజర్‌లో ప్రొఫెషనల్ లుక్‌లో కనిపించినా జాన్వీ శైలి అద్భుతంగా ఉంటుంది. కేవలం వెస్ట్రన్ దుస్తుల్లోనే కాకుండా.. సాంప్రదాయక చీరకట్టులోనూ జాన్వీ అచ్చమైన భారతీయ నారిలా కనిపిస్తుంది. అటు మోడ్రన్ గ్లామర్.. ఇటు డివోషనల్ లుక్.. ఇలా ఏ వేషధారణలోనైనా జాన్వీ ఒదిగిపోయే తీరు అభిమానులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఎప్పటికప్పుడు తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను పరిచయం చేస్తూ మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించుకుంటోంది. ఈ వైట్ ఫ్రాక్ లుక్ కూడా జాన్వీలోని గ్లామర్ కోణాన్ని మరోస్థాయికి తీసుకెళ్లింది. ప్రస్తుతం జాన్వీకపూర్ టాలీవుడ్‌లోనూ సత్తా చాటుతోంది. దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన పెద్ది (బుచ్చిబాబు సానా చిత్రం)లో నటిస్తోంది. ఈ భారీ ప్రాజెక్టులో జాన్వీ పాత్ర ఎలా ఉండబోతోందనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈ చిత్రంలో జాన్వీ ఒక విభిన్నమైన గ్లామరస్ రోల్‌లో కనిపిస్తుందని సమాచారం. జాన్వీ గ్లామర్ యాటిట్యూడ్ కి మెగా ఫ్యాన్స్ కిల్ అవ్వడం ఖాయం. గ్లామర్ ఎలివేషన్ టాలెంట్ తో పాటు తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో సౌత్ – నార్త్ సినీ ఇండస్ట్రీలను జాన్వీ ఏకకాలంలో ఏలేస్తోంది. వైట్ డ్రెస్‌లో తను షేర్ చేసిన లేటెస్ట్ ఫోటోలు ఫ్యాషన్ ప్రియులకు ఒక విజువల్ ట్రీట్‌గా నిలిచాయి. ఈ బ్యూటీ తన తదుపరి చిత్రం –పెద్ది–తో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

## నూతన కమిటీ అధ్యక్షునిగా ఆర్ దయాకర్..

గజ్వేల్ :15 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అందరూ కలిసి స్థానిక పోచమ్మ ఆలయం వద్ద కమిటీ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.డబల్ బెడ్ రూమ్ సమస్యలను పరిష్కరించ కోవడానికి కమిటీ అధ్యక్షులు,మెంబర్లు ఉండాలని నిర్ణయానికి వచ్చి కమిటీ సమావేశం ఏర్పాటు



చేసుకున్నారు.నిత్యం డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న దయాకర్ ని కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని లబ్ధిదారులు అన్నారు.ముఖ్యంగా ఇప్పుడున్న సమస్యలు పారిశుద్ధ్యం,స్ట్రీట్ లైట్, లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడానికి దయాకర్ కృషి చేస్తాడని మాకు ఆ నమ్మకం ఉందని లబ్ధిదారులు అన్నారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు దయాకర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యలు అన్నీ పరిష్కరించడానికి ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి సమస్యలను కమిటీ పరిష్కరిస్తుందని అన్నారు.నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు లబ్ధిదారులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు.ముఖ్యంగా పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్,లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వివరిస్తామని తెలిపారు.కమిటీ లో ఖాలేద్, సాయిరాం,బిక్షపతి,ప్రవీణ్, శివకుమార్,శ్యామ్,రాజశేఖర్,రాజు, నూరోద్దీన్,నాగుల శివ మెంబర్ లుగా నియమించుకోవడం జరిగిందని అన్నారు.




# చలివేంద్రము ఏర్పాటు సామాజిక బాధ్యత-ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్: ఏప్రిల్ 15: ప్రజాకలం ప్రతినిధి

సామాజిక బాధ్యతతో సేవ చేయాల్సిన అవసరం ఉందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పిలుపునిచ్చారు.కంటోన్మెంట్ నియోజకవర్గం బోయిన్ పల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముప్పిడి మధుకర్ ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు.మండు వేసవి ప్రయాణీకులు,బాటసారుల దాహం తీర్చేలా బోయిన్ పల్లి చౌరస్తాలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.సమాజం పట్ల బాధ్యత తో సేవా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.చలి వేంద్రం ఏర్పాటు చేసిన మధుకర్ ను ఆయన అభినం దించారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బల్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరత్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు సదానంద్ ,కిరణ్, హరి కృష్ణ, మారుతి గౌడ్, గోమతి, అబీద్, అమీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన వ్యక్తి అరెస్టు

గజ్వేల్ నియోజకవర్గం:15 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం నర్సాపూర్ గ్రామంలోని ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేసుకొని పోయిన వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరు పరిచినారు కేసు వివరాలు నర్సాపూర్ కు చెందిన బాలిక గజ్వేల్ లో చదువుతుండగా అదే గ్రామానికి చెందిన పగిడిపల్లి భాను ప్రసాద్ ప్రేమిస్తున్నానని వెంటపడించి ఆమెను తన వెంట గజ్వేల్ లోని ఒక లాడ్జికి తీసుకొని పోయి ఆమె శారీరకంగా అనుభవించాడు ప్రస్తుతం ఆమె గర్భవతి అని, ఇట్టి విషయంలో కుటుంబం సభ్యుల పిర్యాదు చేయగా కేసు నమోదు పరిచినారు. సహకరించిన గజ్వేల్ లోని లాడ్జి నిర్వాహకునిపై కూడా కేసు నమోదు చేయనైనది. ఈరోజు గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు నిందితులను అరెస్టు చేసి కోర్ట్ నందు హాజరు పరిచనైనది.







# రెండేళ్లలోనే రేవంత్ రెడ్డి హైద్రాబాద్ ను ఆగం పట్టించిండు

## దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో కేంద్రం అన్యాయం చేయాలని చూస్తోంది

## పీర్జాదిగూడ నుంచి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

## పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్

మేడిపల్లి ఎప్రిల్ 15(ప్రజాకలం న్యూస్)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కొడే పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్ తో పాటు ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. అవసరమైతే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని గుర్తుచేసిన కేటీఆర్,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు .రెండేళ్లలోనే రేవంత్ రెడ్డి హైద్రాబాద్ ను ఆగం పట్టించిండని ఫైర్ అయ్యారు.హైద్రాబాద్ లో భూకబ్జాలు పెరిగిపోయాయని,ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు.ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా సాగుతూనే ఉన్నాయని, కేంద్రం-రాష్ట్రాల మధ్య సమన్వయం లోపంతో అభివృద్ధి నిలిచిపోయిందని పేర్కొన్నారు .మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు ప్రభు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మైనారిటి అధ్యక్షులు జిలాని పాష, జావీద్ ఖాన్, మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,సీనియర్ నాయకు లు కొత్త రవిగౌడ్, మీసాల కృష్ణ, కొండల్ రెడ్డి, శేఖర్, మాధవరెడ్డి, సురేం దర్ రెడ్డి, రమేష్, పీర్జాదిగూడ, బోడు ప్పల్, పో చారం,ఘట్కేసర్ నాయకులు మహి ళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం లో అరుదైన శస్త్రచికిత్స

## ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్: డాక్టర్ అన్నపూర్ణ

## -ఊపకాయంలో 139 కిలోల గర్భిణీ స్త్రీకి పండంటి పాప.. -తల్లి బిడ్డలు క్షేమం

గజ్వేల్ :15 ఏప్రిల్
( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్యులు బుధవారం ఒక అరుదైన, అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యాప్రాల్ గ్రామానికి చెందిన సాయిరాం పూజ (29) అనే గర్భిణీకి వైద్యులు సురక్షితంగా ప్రసవం చేశారు. పేషెంట్ సాయిరాం పూజ (భర్త: సాయి కిరణ్). బాధితురాలు 139 కిలోల ఊబకాయం (ఓబేసిటీ) తో పాటు థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీ ప్రైవేట్ హాస్పిటల్లో సంప్రదించగా సుమారు రెండు లక్షల ఖర్చు అవుతుందని చెప్పడంతో అంత ఆర్థిక స్తోమత లేక ఒక మిత్రుని ద్వారా గజ్వేల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణని సంప్రదించడం జరిగిందని మేడం ప్రత్యేకమైన చొరవ తీసుకొని ఒక టీం గా ఏర్పడి వైద్యుల కృషితో




పూజకు పండంటి పాప(3.75 కిలోల) ఆడ శిశువును జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఊబకాయం అనేది మనం నిర్లక్ష్యం చేసే పెద్ద సమస్య అని, దీనివల్ల భవిష్యత్తులో బిపి, షుగర్,క్యాన్సర్ వంటి ముప్పులు పొంచి ఉంటాయని హెచ్చరించారు.థైరాయిడ్ ఉండడంవల్ల అధిక బరువు, నీరసం,అలసట.చలిని తట్టుకోలేకపోవడం,వణుకు, నిద్రలేమి. జుట్టు రాలడం,చర్మం పొడిబారడం,మలబద్ధకం.గుండె వేగంలో మార్పులు,మానసిక ఒత్తిడి (డిప్రెషన్).ఇలాంటి లక్షణాలు ఉన్న మహిళలు తక్షణమే ఆసుపత్రిని సంప్రదించాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను ఒక టీమ్ వర్క్‌లాగా పూర్తి చేసిన వైద్యులను, సిబ్బందిని సూపరింటెండెంట్ అభినందించారు.ఈ బృందంలో పాల్గొన్న వారు డాక్టర్ అన్నపూర్ణ, ప్రత్యేక చెరువుతో డాక్టర్ మంజుల,డాక్టర్ త్రివేణి,డాక్టర్ సుశీల,డాక్టర్ సతీష్,అనస్థీషియా డాక్టర్ మైపాల్, నర్సింగ్ మరియు సహాయక సిబ్బంది నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, ఆంజనేయులు, శ్రీలత,ఓ.టి టెక్నీషి యన్ రవీందర్, వార్డు బాయ్ బాబి, ఆయమ్మ కవిత, సద్దాం, షబానా.ఇలాంటి క్లిష్టమైన కేసులనైనా ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా,జిల్లా ఆసుపత్రిలో నాణ్యమైన చికిత్స పొందాలి అని డాక్టర్ అన్నపూర్ణ పిలుపునిచ్చారు.పేషెంట్ బంధువులు మరియు భర్త అన్నపూర్ణ కి మరియు హాస్పిటల్స్ సిబ్బందికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు మేము చాలా పేదవారమని ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లే ఆర్థిక స్తోమత లేక మానసికంగా కృంగిపోతున్న సమయంలో హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ అడ్రస్ దొరకడం, మేడం ప్రత్యేక చొరవతో సులభమైన కాన్పు జరిగిందని తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆనందంగా వ్యక్తం చేశారు.

# అల్వాల్‌లో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

అల్వాల్: ఏప్రిల్ 15:ప్రజా కలం ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అల్వాల్ పరిధిలో అట్టహాసంగా నిర్వహించారు.అల్వాల్ ఇందిరా గాంధీ సర్కిల్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపించి 46 వసంతాలు పూర్తయిన సందర్భంగా అల్వాల్ సర్కిల్ వ్యాప్తంగా ఉన్న అన్ని డివిజన్లలో పార్టీ జెండాను ఎగురవేసినట్లు వెల్లడించారు.

క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో అల్వాల్ సర్కిల్‌లోని ఆరు డివిజన్లలో కమలం జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల మాణిక్య రెడ్డి, పరాంకుశం మాధవ్, శ్రీనివాస్ వర్మ, స్థానిక నాయకులు మల్లికార్జున్ గౌడ్, కార్తీక్ గౌడ్, లక్ష్మణ్, అనిల్, రాంసింగ్, రవి కుమార్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన... అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషా రెడ్డి

సంగారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 15(ప్రజా కలం):

అల్లాదుర్గ్ మండలం లోని ముస్లాపూర్, అప్పాజీపల్లి , రెడ్డిపల్లి,గ్రామాలలో, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం క్వింటాలుకు 2,389 రూపాయలు సాధారణ వారి దానం రకానికి 2,369 రూపాయలు మద్దతు ధర కల్పించడం జరిగిందని వరి ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు రైతు నియమ నిబంధనలను అనుసరించే తగిన ధ్రువ పాత్రలు సమర్పించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లయ్య, ఏవో రాజేష్, ఏఈఓ నవీన్, సర్పంచూల పోరం మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి ,శశిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,విరన్న, రమ్య బుంరెడ్డి , బలరాం,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజాగౌడ్ ,ఉపాధ్యక్షుడు సాయిబాబా, షోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, ,ఉప సర్పంచ్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా లక్ష్మీ కిరణ్ బాధ్యతలు స్వీకరణ.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 15.

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా లక్ష్మీ కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ కె. హైమావతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో రెవెన్యూ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం, భూ సంబంధిత అంశాలు, భూ భారతి పెండింగ్ దరఖాస్తుల త్వరితగతిన పరిష్కారం వంటి విషయాలపై కలెక్టర్‌తో చర్చించారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అబ్దుల్ హమీద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. స్థానిక సంస్థల అభివృద్ధి, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిపాలనకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల కోసం అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ఏప్రిల్, 16 నుండి నిర్వహించే మండల స్థాయి సభలను విజయవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి కలెక్టర్ ఏప్రిల్ 15,(ప్రజా కలం)

ఏప్రిల్, 16 నుండి నిర్వహించే మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మండల వార్డు సభలు సమర్దవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సూచన మేరకు, జిల్లాలో ప్రతి మండలంలో పాఠశాల మండల కార్యలయం/బహిరంగ ప్రదేశం ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు మండల స్థాయి సభలను ప్రారంభించాలని, మండల స్థాయి సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, మండల స్థాయి సభలలో తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి కాలం అయినందున త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, జిల్లా అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు

- ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్ల సరఫరా జరుగుతోంది.
-వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దు.
-కృత్రిమ గ్యాస్ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.
- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య .



సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 15,( ప్రజా కలం): జిల్లాలో ఎల్పీజీ వంట గ్యాస్ కొరత లేదని, ప్రతి ఇంటికీ గ్యాస్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు .బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఎల్పిజి సరఫరా మానిటరింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి లతో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, పోలీస్ శాఖల అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జిల్లాలో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.

ప్రజలకు అవసరమైన వంట గ్యాస్‌ను ఇంటి వద్దకే సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో గ్యాస్ సరఫరా పరిస్థితిపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్,. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు గ్యాస్ కొరత రాకుండా ఎల్పీజీ సరఫరా కొనసాగించాలని సూచించారు. గ్యాస్ పంపిణీలో అక్రమాలు జరగకుండా విజిలెన్స్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి, అక్రమ నిల్వలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. డిమాండ్‌కు అనుగుణంగా సరిపడా స్టాక్ ను నిర్వహించడంతో పాటు అదనంగా 15 శాతం నిల్వలను కచ్చితంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు . అలాగే గ్యాస్ ఏజెన్సీలు అవసరమైన స్టాక్‌ను ముందుగానే సమకూర్చుకుని, వినియోగదారుల నిజమైన బుకింగ్‌లను కచ్చితంగా పరిశీలించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని ఇంటింటికీ వంట గ్యాస్ సరఫరా జరిగేలా అధికారులు కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఏం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారు (ఇంచార్జ్ ) రాజేశ్వర్ ,రవాణా శాఖ అధికారిణి అరుణ , సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, డి ఎల్ ఏం ఓ ఏం అనిల్ కుమార్ , ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు వి.ప్రతాప్ రెడ్డి, జె.మురళీధర్ రెడ్డి, వై.వినోద్ కుమార్, పోలీస్ శాఖ అధికారులు , సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు .

## ఉపాధి హామీ పథకం ద్వార చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేపట్టాలి- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.



సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 15 ( ప్రజా కలం ) : జిల్లాలో ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా లో చేపట్టిన స్కూల్ కాంపౌండ్ వాల్స్ , పాఠశాలల మరుగుదొడ్లు, జీపీ బిల్డింగ్స్, మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులు నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పనిని నాణ్యతతో చేపట్టి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న పనుల ప్రగతి సంతృప్తికరంగా లేని చోట వెంటనే చర్యలు తీసుకోవాలని, పనుల్లో ఆలస్యం జరగకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షిం చాలని అన్నారు . ముఖ్యంగా పాఠశాలల్లో కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్స్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు భద్రతా వాతావరణం కల్పించాలని అన్నారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని, ఈ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, పనుల నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు తమ తమ విభాగాల పనుల ప్రగతిపై వివరాలు సమర్పించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, డీఈఓ వెంకటేశ్వర్లు, పీడీ డిఆర్డిఏ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండల సభలు విజయవంతంగా నిర్వహించాలి.

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 15.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16న నిర్వహించనున్న మండల సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా, మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జూమ్ సమావేశం నిర్వహించి మండల సభల ఏర్పాట్లపై జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, మెడికల్ ఆఫీసర్లు, వ్యవసాయ, హౌసింగ్, పంచాయతీరాజ్, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఏప్రిల్ 2న గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించినట్లే, మండల సభలను కూడా పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మండల సభల పూర్తి బాధ్యత ఎంపీడీఓలదేనని, అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ప్రభుత్వ పథకాల అమలుపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ వారం థీమ్ “అరైవ్–అలైవ్” కింద రవాణా, పోలీస్ శాఖలతో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, గృహలక్ష్మి, గృహజ్యోతి, మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీలేని రుణాలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, సన్నబియ్యం పంపిణీ, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలపై పూర్తి సమాచారం ప్రజలకు అందించాలని ఆదేశించారు. నేచురల్ ఆర్గానిక్ ఫార్మింగ్, పంటల మార్పిడి అంశాలపై అవగాహన కల్పించాలని, మండల కేంద్రాల్లో కూర్చునే సౌకర్యం, తాగునీరు, మైక్ సిస్టమ్, బ్యానర్లు తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సభలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి, కార్యక్రమాన్ని పూర్తిగా డాక్యుమెంట్ చేయాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చే వినతిపత్రాలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అబ్దుల్ హమీద్, లక్ష్మీ కిరణ్, జెడ్పీ సీఈవో రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, డిడబ్ల్యూఓ శారద తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

### రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ విహారయాత్రకు 15 లక్షల రూపాయల అందచేత- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చేరు ఏప్రిల్ 15 (ప్రజకులం) ప్రతినిధి

రామచంద్రాపురం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ రిటైర్డ్ పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం



ఆధ్వర్యంలో చేపట్టిన కాశీ, అయోధ్య, ఢిల్లీ విహారయాత్రను బుధవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విహారయాత్ర కోసం 15 లక్షల రూపాయల సొంత నిధులను అందజేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన తెలిసిన పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు సూచనలు అందించాలని కోరారు. గత దశాబ్ద కాలంగా పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు.. వారికి సొంత భవనం సైతం నిర్మించి ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారి కష్టసుఖాల్లో అండగా ఉంటున్నామని తెలిపారు. తమ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు పెన్షనర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు రామిరెడ్డి, రాములు, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు అందించడం ఎంతో అవసరం.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 15.

పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు అందించడం ఎంతో అవసరమని ప్రధానోపాధ్యాయులు షకీల్ పాషా, శ్రీనివాస్



రెడ్డిలు తెలిపారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు శ్రావణ్ కుమార్, కిరణ్ కుమార్, వినయ్ రాజ్, భరత్, సాయి తేజ, స్వామి, వరుణ్ సాయిరాజులు ప్యూరిఫైయర్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ప్యూరిఫైయర్లను అందజేశామని తెలిపారు. దీంతో విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సదుపాయం కల్పించిన దాతలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు రేఖ స్వామి, పోతరాజు కిష్టయ్య, నాయకులు లలిత కృష్ణ, పోతరాజు స్వామి, పోతరాజు శ్రవణ్, పోతరాజు రాజు, పోతరాజు రవి, సంభగ లక్ష్మణ్, బాయికాడ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాంసాగర్‌లో చిరుతల రామాయణం వైభవంగా ముగింపు.

### సీతారాముల కళ్యాణంలో భక్తుల సందడి.

సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 15:

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రాంసాగర్ గ్రామంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహించిన చిరుతల రామాయణ కార్యక్రమం ఘనంగా ముగిసింది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమాన్ని ఆస్వాదించారు. అనంతరం కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం గోపాల కాల్వల గ్రామంలో చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తి పరవశంతో ఉట్లు కట్టి సంబరాలు నిర్వహించారు. అలాగే చిరుతల రామాయణానికి దిశానిర్దేశం చేసిన యాదగిరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి : పోలీస్ కమిషనర్ వెల్లడి




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 15:

1) విగ్రహాల ప్రతిష్టాపన:– ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.

2) శబ్ద కాలుష్యం నియంత్రణ:– ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.

3) ఊరేగింపులు, సభల నిర్వహణ:– ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమిషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమిషనర్ గారి అనుమతి తీసుకోవాలి.

4) సార్వజనిక ప్రదేశాల్లో నియమాలు:– మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాలి.

5) డ్రోన్ల వినియోగం పై ఆంక్షలు:– డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.

6) నకిలీ గల్ఫ్ ఏజెంట్ల నుండిఅప్రమత్తం:– జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

7) " ఎ " సర్టిఫికెట్ ఉన్న సినిమాల వీక్షణం:– నిజామాబాద్ జిల్లాలో " ఎ " (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.

8)బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం:– బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది.

ముఖ్యగమనిక :– పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయినఅతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు /ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఈ ఉత్తర్వులు తేది:16-04-2026 నుండి తేది:30-04-2026 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు- కలెక్టర్ ఇలా త్రిపాఠి

ఆర్మూర్ రెవిన్యూ డివిజన్ నిజామాబాదు ఏప్రిల్ 15 :

నిజామాబాద్ జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారు లను ఆదేశించారు. భీంగల్ మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు ఇతర అధికారులతో కలెక్టర్ తాగునీరు సరఫరా తీరుతెన్నులపై సమీక్ష నిర్వహిం చారు. ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆదేశించారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మర మ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నందున హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని, ఎంపీఓలు, ఏ.ఈలు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎస్.ఈ రాజేందర్, డీపీఓ శ్రీనివాస్ రావు,మిషన్ భగీరథ ఈ.ఈ రాకేష్, నియోజకవర్గం పరిధిలోని మండలాల ఎంపీడీఓలు, ఏ.ఈలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు

అన్ని అధునాతన వసతులతో ప్రభుత్వం నిర్మించ దల్చిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. భీమ్గల్ మండలం గోన్ గొప్పుల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి అనువైన పరిస్థితులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదనపు తరగతి గదులతో పాటు,ల్యాబ్




రూమ్ లు, లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్.ఓ ప్లాంట్, బోర్ వెల్ తదితర నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు ఉన్నారు.

## భాషిత జూనియర్ కాలేజీ అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి- NSUI డిమాండ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) చింతల్ భాషిత జూనియర్ కాలేజీ (కోడ్: 59219) యాజమాన్యం ఇంటర్మీడియట్ బోర్డు నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నదని NSUI తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ ఆరోపించారు. బుధవారం ఇప్పటికే



పలుమార్లు ఫిర్యాదులు, రెండు రిమైండర్లు ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యం మరియు అనుమానాస్పద వ్యవహారం అని NSUI ఆరోపించింది. ఒకే కోడ్ (59219) కింద మూడు వేర్వేరు క్యాంపస్‌లను అక్రమంగా నిర్వహించడం నిర్మాణ అనుమతులు లేని, భద్రతా ప్రమాణాలు లేని భవనంలో కాలేజీ నిర్వహణ భవనంలోని 5వ అంతస్తును VPOR ఇన్స్టిట్యూట్‌కు అద్దెకు ఇచ్చి వాణిజ్యంగా వినియోగించడం ఇది బోర్డు నియమాలకు విరుద్ధం, విద్యా వ్యవస్థను ఆర్థిక లాభాల కోసం దుర్వినియోగం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ విషయంపై NSUI నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ: ఇది సాధారణ తప్పు కాదు -- ఇది విద్యా వ్యవస్థను దుర్వినియోగం చేసే ఒక




సుస్థిర అక్రమం, అధికారులు మౌనం అనేది తీవ్ర అనుమానాస్పదం అన్నారు. భాషిత జూనియర్ కాలేజీకి కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని తక్షణమే రద్దు చేయాలని, కాలేజీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకే కోడ్ కింద బహుళ క్యాంపస్‌ల నిర్వహణపై దర్యాప్తు చేపట్టాలని పై అధికారులను కోరారు. అక్రమ అద్దె మరియు ఆర్థిక లావాదేవీలపై పూర్తి విచారణ జరపాలని సూచించారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులపై హైకోర్టును ఆశ్రయిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపడుతుందని, బాధ్యులైన అధికారులను బహిర్గతం చేస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడుతున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ఎన్ ఎస్ యుఐ స్పష్టం చేసింది.

# పసుపు కొనుగోళ్లపై కేంద్రం-రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి, వైఫల్యం

**బహిరంగ వేలంతో రైతులకు నష్టం -- దళారులకు లాభం**
**బహిరంగ వేలాన్ని వెంటనే నిలిపివేయాలి**
**ఈ-నామ్ వ్యవస్థలో లోపాలు వెంటనే పరిష్కరించి..**
**ఈ- నామ్ విదానం లోనే పసుపు కొనుగోళ్లు చేపట్టాలి**
**పసుపు కొనుగోళ్లలో దళారీ వ్యవస్థను అరికట్టాలి**
**మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 15:

పసుపు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ మార్కెట్ యార్డ్‌లో ఈ-నామ్ విధానం ద్వారా కాకుండా బహిరంగ వేలం ద్వారా పసుపు కొనుగోళ్లు జరగడం వల్ల రైతులు మద్దతు ధర పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు నిజామాబాద్ గంజ్‌లో ధర్నా నిర్వహించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసుపు రైతులు పంట అమ్ముకోవడంలో పడుతున్న ఇబ్బందులను తొలగించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. మార్కెట్ యార్డ్‌కు భారీగా పసుపు పంట వచ్చినప్పటికీ, ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని అన్నారు. దీంతో రైతులు తమ పంట అమ్ముకోవడానికి మూడు నాలుగు రోజుల పాటు మార్కెట్ యార్డ్‌లో వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. ఇక్కడ బీజేపీ ఎంపీగా అరవింద్ , జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ఉండి కుడా లాభం లేకుండా పోయింది. పసుపు రైతులకు ఇబ్బందులు తప్పటం లేదు. ఇటీవల ఎంపీ అరవింద్ "ఈ-నామ్ 1.50" కింద కొనుగోళ్లు ప్రారంభిస్తామని ప్రకటించినప్పటికి కార్యరూపం దాల్చలేదని , సాంకేతిక సమస్యలు ఉన్నాయని చెప్పి కొనుగోళ్లు నిలిపివేసి బహిరంగ వేలం నిర్వహించడం అన్యాయమని ఆయన అన్నారు. మొదట "ఈ-నామ్ 2.50" గురించి మాట్లాడి, తర్వాత "1.50" అని చెప్పడం రైతుల్లో గందరగోళం సృష్టించిందని



విమర్శించారు. ప్రస్తుతం మార్కెట్‌లో పరిస్థితి దారుణంగా మారిందని, చావల మార్కెట్‌ల మాదిరిగా బహిరంగ వేలం ద్వారా దళారులు కుమ్మక్కై తక్కువ ధరలకు పసుపు కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల రైతులు భారీ నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. పారదర్శకత లేకుండా బహిరంగ వేలం నిర్వహించడం వల్ల రైతులకు నష్టం జరుగుతుందని, దళారులకు లాభం చేకూరుతోందని ఆయన తప్పుపట్టారు. మార్కెట్ యార్డ్‌కు పసుపు తీసుకువచ్చిన రైతులు రోజుల తరబడి సరైన ధర కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. దళారులు సిండికేట్‌గా మారి రైతులను దోపిడీ చేసే పరిస్థితిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని
బహిరంగ వేలం నిలిపివేయాలి
ఈ-నామ్ విధానంలోనే కొనుగోళ్లు చేపట్టాలి
ఆన్లైన్ విధానంలో సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
రైతులకు మద్దతు ధర కల్పించి పసుపు కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు.

పోరాటం చేస్తున్న పసుపు రైతులకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, రైతుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడతామని, సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# అక్రమ ఇసుక పైన సిసిఎస్ టీం మెరుపు దాడి

## రెండు వాహనాలు పట్టివేత

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 15:

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ మస్తాన్ వలి ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో 14 టైర్లకు చెందిన రెండు భారీ వాహనాలను పట్టుకున్నారు.అలాగే ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకొని,వారి వద్ద ఉన్న రెండు సెల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వాహనాలు,డ్రైవర్లు మరియు స్వాధీనం




చేసుకున్న వస్తువులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం వేల్పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై ఇటువంటి దాడులు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# పెన్షనర్ల బకాయిల కోసం సుప్రీంకోర్టుకు లేఖల వెల్లువ

**ఏ సామూహికంగా పోస్టాఫీసులకు వెళ్లి వినతులు పంపిన వృద్ధులు**

హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం) :

పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిల చెల్లింపులో ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ముమ్మరమయ్యాయి. రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు విడివిడిగా, అలాగే ఉద్యోగ--ఉపాధ్యాయ జేఏసీ, పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిరసనలు కొనసాగుతున్నాయి. 2024 మార్చి నుంచి రిటైర్ అయిన ఉద్యోగులు 'రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్' పేరిట వేదికలు ఏర్పరచుకుని ఆందోళనలు చేపడుతున్నారు. బీజేపీ




ఎమ్మెల్సీలు కూడా నిరాహార దీక్షలు చేపట్టినా ప్రభుత్వం స్పందన చూపలేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సామాజికవేత్త బక్కా జడ్సన్ రాసిన లేఖను సుప్రీంకోర్టు ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా (పిల్) స్వీకరించినట్లు సమాచారం. దీనికి మద్దతుగా రాష్ట్రంలోని పెన్షనర్లు ఈ నెల 15న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్, రిజిస్ట్రార్, భారత రాష్ట్రపతికి సామూహికంగా లేఖలు రాయాలని పిలుపునిచ్చారు. అందుబాటులో ఉన్న పోస్టాఫీసులకు వెళ్లి మూకుమ్మడిగా లేఖలు పంపాలని కోరారు.

దీనిలో భాగంగా ఎల్‌బీ నగర్‌లోని వాసవీ శ్రీ నిలయం గేటెడ్ కమ్యూనిటీలో నివసిస్తున్న పెన్షనర్లు గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ వినతిపత్రాలను సమీప పోస్టాఫీసుకు వెళ్లి సామూహికంగా పోస్టు చేశారు. దాదాపు 15 మంది పెన్షనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆకుల సురేష్ కుమార్, గోలి రాజయ్య, ఇమ్మడి వెంకటేశం, సూర్యపల్లి ఉమాదేవి, ఇంజమూరి రఘునందన్, వీరమల్ల అంజయ్య, టి. యాదగిరి, లంకా సత్యవర్ధన్, రచ్చ ఎల్లయ్య, పల్లాటి నాగయ్య, కొనకంచి భరత్ కుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



**కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తిచేసి**

# అందుబాటులోకి తెస్తాం

**యూనియన్లకు అతీతంగా ఉమ్మడి ప్రెస్ క్లబ్ నిర్మాణం**
**అందరికీ అందుబాటులోకి సభ్యత్వనమోదు కార్యక్రమం**
**బాధ్యతలు స్వీకరించిన 12 మంది బృందం**
**దిశానిర్దేశం చేసిన రాష్ట్ర నాయకులు ఆస్కాని మారుతి సాగర్**

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కొన్ని కారణాల వలన అర్ధాంతరంగా నిర్మాణ దశలో ఆగిపోయిన ప్రెస్ క్లబ్ భవనాన్ని త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కానీ మారుతి సాగర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నిర్మాణ నిర్వహణ కమిటీని యూనియన్లకు అతీతంగా బుధవారం కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా అస్కాని మారుతిసాగర్, గడ్డమీది బాలరాజు, తన్నీరు శ్రీనివాస్, సభ్యులుగా గుంటూరు శేఖర్, రంగు వెంకటేష్, జగదీష్, కసుకుర్తి వెంకట్, కోలేపాక వెంకట్, గడ్డమీది అశోక్, గోలిపల్లి దయాకర్ రెడ్డి, సుగ్రీవుడు ముదిరాజ్, రెడ్డిబోయిన మల్లేష్ యాదవ్, మాధవరెడ్డి, గోవిందరావు, శివకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అన్ని యూనియన్లకు సంబంధించిన 100 కి పైగా పాత్రికేయులు పాల్గొన్నారు.

# బిజెపిలో విషాదం బడంగ్పేట్ అధ్యక్షుడి సూసైడ్

మహేశ్వరం ఏప్రిల్ 15,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండల కేంద్రంలోని బడంగ్ పెట్ బిజెపి అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇంట్లో ఉరేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి మంచి పేరు సంపాదించారు. బడంగ్పేట్ సర్కిల్లో అవినీతిపై పోరాడి 150 కోట్ల స్కామ్ ని వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. అకస్మాత్తుగా జరిగిన ఈ మృతి పలు అనుమానాలకు తావు లేపుతుంది.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బిజెపి నాయకులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# బిజెపిలో విషాదం బడంగ్పేట్ అధ్యక్షుడి సూసైడ్

## శోకసముద్రంలో మునిగిపోయిన బిజెపి నాయకులు



మహేశ్వరం ఏప్రిల్ 15,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండల కేంద్రంలోని బడంగ్ పెట్ బిజెపి అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇంట్లో ఉరేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి మంచి పేరు సంపాదించారు. బడంగ్పేట్ సర్కిల్లో అవినీతిపై పోరాడి 150 కోట్ల స్కామ్ ని వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. అకస్మాత్తుగా జరిగిన ఈ మృతి పలు అనుమానాలకు తావు లేపుతుంది.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బిజెపి నాయకులు శోకసముద్రంలో మునిగిపోయారు.

## మహేశ్వరం గ్రామ 3వ వార్డు లో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్

మహేశ్వరం, ఏప్రిల్ 15, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం 3వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో హెచ్ఎండిఏ నిధుల 5 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామపంచాయతీ సభ్యులు. ఆవులకాడి కిష్టమ్మ. షేక్ ఆజం. ఆకుల వీరుబాబు. కడ మోని ప్రభాకర్ . సున్నం కృష్ణ. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు స్వర్ణ గంటి ఆకాష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్లగారి చందు. కాకి మల్లేష్ ముదిరాజ్. కటికల జగన్ ముదిరాజ్. సేమియా నాయక్. 3వ వార్డు వాస్తవ్యులు సయ్యద్ నుస్రత్ అలీ. మాదుగుల నరసింహ. శివ. వద్ది శ్రీశైలం. నిమ్మగూడెం దయానంద్ గౌడ్. నిమ్మగూడెం రోహిత్ గౌడ్. సయ్యద్ ఉల్ పాత్ అలీ. తదితరులు పాల్గొన్నారు.

## కల్వకోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసిన కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ

మహేశ్వరం, ఏప్రిల్ 15,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో అర్హత గల చిన్న



అంజయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. దీనికి గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ్, వార్డ్ సభ్యులు అందరూ కలిసి ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సాయిని గోపాల్ రెడ్డి, అరటి కుమార్, తిరుమల యాదయ్య, జంపుల భారతమ్మ, మరియు గ్రామ పెద్దలు, పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్, బక్కని రవి మాదిగ, అరటి వెంకటేష్, గుర్రంపల్లి నరసింహ, రామచంద్రి, లబ్ధిదారుడు అరడి చిన్న అంజయ్య, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్‌లో వ్యభిచార గుట్టు రట్టు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 15:

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం బాపూజీ నగర్ కాలనీలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించి గుట్టు రట్టు చేశారు. ఈ దాడిలో నలుగురు పురుషులు, ఇద్దరు



మహిళలను గుర్తించారు. పోలీసుల విచారణలో చందు (A1), కమలేష్ (A2) అద్దె ఇంటిని తీసుకొని వ్యభిచారం నిర్వహిస్తూ, ఇతరులను ఆకర్షించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వెల్లడైంది. అలాగే వికాస్ (A3)తో పాటు ఒక మైనర్ బాలుడు సంఘటన స్థలానికి కస్టమర్లుగా వచ్చినట్లు గుర్తించారు. దాడి సందర్భంగా పోలీసులు రూ. 2,450/ నగదు, మొబైల్ ఫోన్లు, రెండు కండోమ్స్ ప్యాకెట్లు, మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. రక్షించబడిన మహిళలను సురక్షితంగా తరలించి, వారికి కౌన్సిలింగ్‌తో పాటు అవసరమైన సహాయం అందిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తిరుపతి తెలిపారు.

## కాకి ఈశ్వర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులు



మహేశ్వరం, ఏప్రిల్ 15, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ 56వ పుట్టినరోజు సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి కాకి ఈశ్వర్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్.కి శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్. కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ .కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం మండల సమన్వయ కమిటీ చైర్మన్ మల్లేష్ యాదవ్. ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి. కబడ్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్ది కర్ణాకర్ రెడ్డి. కార్మిక శాఖ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు నడి కూడా శివ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగుటి జంగయ్య ముదిరాజ్. ఆవుల యాదయ్య. ప్రశాంత్ రెడ్డి. రాఘవేందర్ రెడ్డి. ఇంద్రకంటి నరసింహ గౌడ్ .మాజీ ఎంపిటిసిలు పాండు నాయక్. హరికిషన్ గౌడ్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్.

సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. సేవాదళ్ మండల అధ్యక్షులు శెట్టి అశోక్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్. పేయ్యాల దేవేందర్. ఒగ్గు శంకర్. కనీగట్ల శ్రీశైలం ముదిరాజ్. మహేశ్వరం గ్రామ పంచాయతీ సభ్యులు శాలిని సన్నికుమార్ . మునావత్ రవి నాయక్.కాంగ్రెస్ పార్టీ నాయకులు వెూత యాదయ్య. గగనం ఆంజనేయులు. పుట్లగారి చందు. ఏపీ నరసింహ. కాకి మల్లేష్ ముదిరాజ్. పేనమోనీ శ్రీకాంత్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## శివరాంపల్లి నుండి పోచంపల్లి వరకు

# భూదాన ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర

## తడక యాదగిరి పట్నం కృష్ణకుమార్

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 15,(ప్రజా కలం)

భూదాన ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర శివరాంపల్లి నుండి పోచంపల్లి వరకు ఏప్రిల్ 16 నుండి 18 వరకు జరుగుతుందని తడక యాదగిరి పట్నం కృష్ణకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూదాన ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న భూదాన ఉద్యమ వజ్రోత్సవాల నేపథ్యంలో మూడు రోజులపాటు భూదాన స్ఫూర్తి పాదయాత్ర నిర్వహించబడుతోంది. పాదయాత్ర ప్రారంభ కార్యక్రమం ఏప్రిల్ 16 ఉదయం 9:00 గంటలకు కస్తూర్బా ప్రకృతి చికిత్సాలయం, శివరాంపల్లి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటారు. పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా హాజరవుతారు. సర్వోదయ నాయకులు, భూదాన ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్తలు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొంటారు.

ఉదయం 8:00 గంటలకు పాదయాత్రికులు ఆరాంఘర్ శివరాంపల్లి వద్దకు చేరుకోవాలి. అల్పాహారం అనంతరం ప్రారంభ సమావేశం జరుగుతుంది. సమావేశం అనంతరం పాదయాత్ర ప్రారంభమవుతుంది. మొదటి రోజు పాదయాత్ర రూట్ ఏప్రిల్ 16 శివరాంపల్లి ఆరాంఘర్, దుర్గా నగర్ చౌరస్తా, మైలార్ దేవరపల్లి బండ్లగూడ, బాబా నగర్, చంద్రాయణగుట్ట, ఓవైసీ హాస్పిటల్, గాయత్రీ నగర్, సాగర్ రింగ్ రోడ్, ఎల్బీనగర్, వైట్ హౌస్ షాపింగ్ కాంప్లెక్స్ మధ్యాహ్నం 2:00 గంటలకు వైట్ హౌస్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద భోజనం సాయంత్రం 5:00 గంటలకు పెద్ద అంబర్‌పేటకు పాదయాత్ర కొనసాగింపు ఎల్బీనగర్ చౌరస్తా, చింతలకుంట, వనస్థలిపురం హయత్‌నగర్ పెద్ద అంబర్‌పేట రాత్రి బస: సత్యం టెక్నోస్ స్కూల్స్, పెద్ద అంబర్‌పేట రెండవ రోజు పాదయాత్ర ఏప్రిల్ 17 ఉదయం 9:00 గంటలకు పాదయాత్ర ప్రారంభం పెద్ద అంబర్‌పేట రామోజీ ఫిలిం సిటీ అబ్దుల్లాపూర్ మెట్ బాటసింగారం మధ్యాహ్న భోజనం: బాటసింగారం సాయంత్రం 5:00 గంటలకు బాటసింగారం కొత్తగూడెంస్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ రాత్రి బస స్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ మూడవ రోజు పాదయాత్ర --- ఏప్రిల్ 18 ఉదయం 9:00 గంటలకు పాదయాత్ర ప్రారంభం స్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ పోచంపల్లి చౌటుప్పల్ చౌరస్తా ప్రథమ భూదాత వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది. వినోబా మందిరం సందర్శన అనంతరం జరిగే బహిరంగ సభలో ప్రత్యేక కార్యక్రమం భూదాన ఉద్యమ వజ్రోత్సవ సభలో మూడు రోజులపాటు పాదయాత్రలో పాల్గొన్న పాదయాత్రికులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించబడుతుందని తడక యాదగిరి,పట్నం కృష్ణకుమార్ తెలిపారు.

## ముంబైలో క్రైస్తవులచే అంబేడ్కర్ జన్మదిన వేడుకలు




నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 15:

గోరేగావ్ లోని అవర్ లేడీ ఆఫ్ రోసరీ చర్చికి చెందిన బొంబే కాథలిక్ సభ యూనిట్ ఆధ్వర్యంలో 135వ అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సెయింట్ జేవియర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, ఫాదర్ డాక్టర్ ఫ్రేజర్ మస్కరేన్హాస్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మనందరికి గౌరవప్రదమైన సమానత్వంతో కూడిన జీవితాన్ని గడిపే హక్కులను ప్రసాదించిన భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోషించిన కీలక పాత్రను ఫాదర్ ఫ్రేజర్ నొక్కి చెప్పారు. దేశ నిర్మాణంలో తమ ప్రతిభను వినియోగించడం ద్వారా వారే వర్తమాన భవిష్యత్ ఆశాకిరణాలని ఆయన ప్రత్యేకంగా యువ పురస్కార గ్రహీతలకు నొక్కి చెప్పారు. మరోవక్త న్యాయవాది రాచెల్ డిసిల్వా "భారతదేశ ప్రజలమైన మేము" అనే రాజ్యాంగ పీఠికను దానిలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి వివిధ ముఖ్యమైన అంశాలను, సూత్రాలను వివరించారు. "సంవిధాన్ జాగర్ సమితి"కి చెందిన ప్రొఫెసర్ అరవింద్ నిగలే మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి అణచివేతతో, నిరుత్సాహకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర మత స్వేచ్ఛ బిల్లు (మత మార్పిడి వ్యతిరేక చట్టం) ఇటువంటి చట్టాలను ఆమోదించడం రాజ్యాంగానికి విరుద్ధం. ప్రస్తుత ప్రభుత్వం అసహనంతో ఉందని, ఇటువంటి అణచివేత విధానాలపై పోరాడాలని ఆయన క్రైస్తవ పౌరులను కోరారు. సభ అధ్యక్షుడు నార్బర్ట్ మెండోంకా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)కు సంబంధించి అప్రమత్తంగా ఉండాలన్నారు. సభ ప్రతినిధి డాల్ఫీ డిసౌజా మాట్లాడుతూ "ప్రజాస్వామ్యం" అనేది కేవలం చూసే ఆట కాదని సభికులకు గుర్తు చేశారు. మన మంచి కోసం పౌర, రాజకీయ సమస్యలలో అందరూ పాలుపంచుకోవాలని, అందరికీ సమానంగా చట్టబద్ధమైన పాలన ఉండాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పనిచేస్తామని వాగ్దానం చేసే డాక్టర్ అంబేడ్కర్ వారసత్వాలలో ఇది ఒకటని అన్నారు. ఈ సభలో యువత భారీ సంఖ్యలో పాల్గొనడం విశేషం.

## మేడ్చల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గా గడ్డమీది బాలరాజు

కూకట్ పల్లి, ఏప్రిల్ 15, ప్రజా కలం ప్రతినిధి: మేడ్చల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గా ఎనికైన టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు. జిల్లా కలెక్టర్ పంపిన ప్రతిపాదనల మేరకు సమాచార శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాస్ఫూర్తి ఎడిటర్ గా పని చేస్తున్న ఆయన జిల్లాలో చిన్న పత్రికల ప్రతినిధిగా ఎన్నికయ్యారు. ఆయన తో పాటు యూనియన్ ప్రతినిధులు గా మోతె వెంకట్ రెడ్డి, రామారావు, పెద్ద పత్రికల ప్రతినిధి గా సునీల్, మీడియం పేపర్ ప్రతినిధిగా దిశ రవి, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు గా ప్రసాద్, భూపాల్ లు నియమితులైయ్యారు. త్వరలోనే సమావేశం నిర్వహించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిషన్ కార్డులు అందేలా చూస్తామామని వారు తెలిపారు.





## పారిశుద్ధ కార్మికులకు గౌరవప్రదంగా సన్మానించిన బీజేపీ పార్టీ రాజేంద్ర నగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్ర నగర్, ఏప్రిల్ 15, (ప్రజా కలం)

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో పల్లె చెరువు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రాజేంద్ర నగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుద్య కార్మికులు ప్రజల ఆరోగ్యాని దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారి శ్రమ మరువలేనిది అన్నారు. అలాగే కార్మికుల సేవలను కొనియాడడం జరిగింది. వారిని గౌరవప్రదంగా పార్టీ నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికుల జవాన్ శేఖర్ మరియు పరిస్థితి కార్మికులు బిజెపి సీనియర్ నాయకులు రావుల భాస్కర్, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్, కృష్ణ సంతు గాడ్, సిహెచ్ వెంకటరమణ గుప్తా, బబ్లు, బి నరసింహ, మజర్ భాయ్, సురేష్ ఎన్నో శంకర్ రెడ్డి, రామారావు శేఖర్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### అఖిలపక్ష నాయకుల అరెస్ట్ కు నిరసనగా

## నేడు ఎల్లారెడ్డి పట్టణ బంద్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో ఎనిమిదో తరగతి చదువుతున్న రాపాని శ్రావణి (13) అనే విద్యార్థిని మృతికి నిరసనగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకుల అరెస్టుకు నిరసనగా గురువారం ఎల్లారెడ్డి పట్టణ బందుకు పిలుపునిస్తున్నట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థిని మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయడంతో పాటు విద్యార్థిని కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం, రూ. 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తే తమకు సమాధానం ఇవ్వాల్సిన ఉన్నతాధి కారులు రాకుండా అఖిలపక్ష నాయకులను, మృతురాలి కుటుంబ సభ్యులను, బంధువులను బలవంతంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎల్లారెడ్డి పట్టణ బందుకు వ్యాపార వాణిజ్య వర్గాలు స్వచ్ఛందంగా బంద్ పాటించి పూర్తిస్థాయిలో సహకరించాలని వారు కోరారు.

## 22 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

వలిగొండ ఏప్రిల్ 15 ప్రజాకలం:అక్రమంగా తరలిస్తున్న 22 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకుల సోమారం లో చోటు చేసుకుంది. ఎస్ఐ యుగంధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..చౌటుప్పల్ డివిజన్ డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లై అధికారి బాలమణి కి టేకుల సోమరంలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు విశ్వసనీయమైన సమాచారం మేరకు ఆమె ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి పడమటివారి గూడెం శివారులోని పడమటి పాండురంగారెడ్డి భూమిపై తనిఖీలు చేపట్టగా తనిఖీల్లో సుమారు 22 టన్నుల బరువు ఉన్న 400 ప్లాస్టిక్ సంచుల పిడిఎస్ బియ్యం ఖ్యా10ఔ 6680 నంబర్ గల డీసీఎం వాహనంలో 250, వ్యవసాయ క్షేత్రంలో 150 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్థుల నుండి తక్కువ ధరకు పీడియోస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అక్రమ లాభం కోసం అధిక ధరలకు అమ్ముతున్నట్లు నిందితుడు కోడితాల వెంకటేశ్వర్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. మధ్యవర్తుల సమక్షంలో పంచనామ కింద డీసీఎం వాహనాన్ని స్వాధనం చేసుకున్నారు. సివిల్ సప్లై అధికారి బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్న కొడితల వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.



# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా శంషాబాద్

- 111 జీవో విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు
- తెలిసిన జరుగుతున్న టి పి ఓ జిహెచ్ఎంసి అధికారులు మౌనం
- తక్షణమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



**శంషాబాద్, ఏప్రిల్ 15, (ప్రజా కలం)**

అక్రమ నిర్మాణాలకు శంషాబాద్ అడ్డగా మారిందని 111 జీవో విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న అటువైపు జిహెచ్ఎంసి అధికారులు కన్నెత్తి చూడడం లేదని అధికారులకు తెలిసిన టిపిఓ జిహెచ్ఎంసి అధికారులు మౌనం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ట్రిబుల్ వన్ జీవో ఉన్న కారణంగా ఎలాంటి నిర్మాణాలు జరగవద్దని తెలుసునా ఎన్నో అక్రమ నిర్మాణాలకు అడ్డాగా శంషాబాద్ తయారయిందని తక్షణమే అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అధికారులు పట్టించుకోకపోతే హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని స్థానిక ప్రజలు తెలిపారు. అక్రమ నిర్మాణాలపై శంషాబాద్ కమిషనర్ సుమన్ రావు జోనల్ కమిషనర్ చంద్రకళ ఆర్డిఓ ఎమ్మార్వో జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలకు పూర్తిగా తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కార్పొరేటర్ హాస్పిటల్ తరహాలో మల్కాజిగిరి హాస్పటల్ మార్చేందుకు కృషి చేస్తా

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 15(ప్రజా కలం ప్రతినిధి)

కార్పొరేట్ హాస్పటల్ తరహాలో మల్కాజిగిరి ఆస్పటల్ ను తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.బుధవారం మల్కాజిగిరి హాస్పిటల్ అభివృద్ధి సమావేశంలో అధికారులతో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి కలెక్టర్ హాస్పిటల్ అభివృద్ధికి కావలసిన నిధులు అడగగానే ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని మరికొన్ని వసతుల కోసం నిధులు కేటాయించాలని కోరుతున్నట్లు చెప్పారు.

అదనపు ఆపరేషన్ థియేటర్,హాస్పిటల్ పార్కింగ్,మంచినీరు, లిఫ్ట్ అదనపు అంతస్తు వరకు పొడగింపు తదితర అంశాల పైన సూచనలను చేశారు.హాస్పటల్ ను కార్పొరేట్ హాస్పిటల్లో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో మెడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా డి ఎం హెచ్ ఓ ఉమా గౌరీ, మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా మల్కాజిగిరి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, జీజీహెచ్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ రాధ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ నరేంద్ర నాథ్, డాక్టర్ సంగీత్ కుమార్, ఆర్ ఎమ్ ఓ శోభ,డాక్టర్ శివ కిరణ్, సీనియర్ డాక్టర్ ఎండి బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బాలికల వసతి గృహంలో ఎనిమిదో తరగతి విద్యార్థిని మృతి

- విద్యార్థిని మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు, బంధువుల ఆరోపణ
- మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో
- విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్
- ఆందోళనకారులకు ఎంత నచ్చ చెప్పిన వినకపోవడంతో బలవంతంగా అరెస్టు చేసి ట్రాఫిక్ క్లియర్ చేసిన పోలీసులు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ప్రజా కలం :**

ఎల్లారెడ్డి పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో ఎనిమిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీసీ బాలికల వసతి గృహంలో నస్రుల్లాబాద్ మండలం హాజీపూర్ కు చెందిన రాపాని శ్రావణి (13) అనే విద్యార్థిని స్థానిక బీసీ బాలికల వసతి గృహం లో ఉంటూ ఎల్లారెడ్డి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. ఆమె బుధవారం తెల్లవారుజామున వసతి గృహం వరండాలో పడి మృతి చెందింది. శ్రావణి తెల్లవారు జామున వాష్ రూమ్ కోసం వెళ్లి వస్తుండగా వరండాలో పడి మృతి చెందినట్లు అనుమాని స్తున్నారు. వరండాలో విద్యార్థిని పడిపోవడాన్ని గమనించిన వసతి గృహం సిబ్బంది... చికిత్స నిమిత్తం ఆమెను హుటాహుటిన ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ శ్రావణిని పరిశీలించిన వైద్యులు అప్పటికే శ్రావణి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆర్డీవో ప్రభాకర్, బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి, తహశీల్దార్ ప్రేమ్ కుమార్ , సీఐ రాజిరెడ్డి, ఎస్సై మహేష్ ఆస్పత్రికి చేరుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం వసతిగృహానికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. నస్రుల్లాబాద్? మండలం హాజీపూర్?నకు చెందిన శ్రావణి కి తండ్రి లేకపోవడంతో వసతి గృహంలో ఉండి నాలుగేళ్లుగా చదువుకుంటున్నట్లు విద్యార్థులు తెలిపారు. శ్రావణి తల్లి, అన్న, అక్క హైదరాబాద్ లో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అందరితో కలుపుగోలుగా ఉండే శ్రావణి మృతి చెందడంతో హాస్టల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. విద్యార్థిని తనకు తానే పడి చనిపోయిందా.. లేక గుండెపోటుతో చనిపోయిందా?అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై అధికారులు వైద్యులతో విద్యార్థులతో చర్చిస్తున్నారు. అయితే వసతిగృహంలో నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థిని మృతి చెందిందని ఆరోపిస్తూ హాజీపూర్ గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. వారంతా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వసతి గృహంలో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, అధిక సంఖ్యలో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. అలాగే బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నేతలు, కార్యకర్తలు సైతం పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. విద్యార్థిని కుటుంబానికి తగు న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారు పేర్కొంటూ అధికారులకు కొంత సమయం ఇస్తున్నామన్నారు. సుమారు రెండు గంటలు గడిచిన అధికారుల నుండి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నాయకత్వంలో మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు, బీఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై సుమారు రెండు గంటల పాటు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే సురేందర్ డిమాండ్? చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని, ప్రభుత్వం వెంటనే 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. రాస్తారోకో తో ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రాస్తారోకో విరమించాలని ఎస్సై మహేష్, సీఐ రాజిరెడ్డి లు సర్దిచెప్పినా ఆందోళన విరమించలేదు. బాలికల వసతిగృహంలో కనీస వసతులు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాచ్?మన్? లేకపోవడం, సీసీ కెమెరాలు పనిచేయక పోవడం, రాత్రిపూట హాస్టల్లో వార్డెన్ లేకపోవడం వల్లే ఈ దుర్ఘటన సంభవించింద న్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యార్థిని మృతి చెందిందని ఆరోపించారు. రాస్తారోకోతో ట్రాఫిక్?కు ఇబ్బందులు ఏర్పడడంతో బాన్సువాడ డీఎస్పీ విఠల్? రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే సురేందర్, మృతురాలి కుటుంబ సభ్యులకు రాస్తారోకో విరమించాలని కోరినా వారు విరమించకపోవడంతో ఆందోళన కారులను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి నిజాంసాగర్, పిట్లం, జుక్కల్, భిక్కనూరు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థిని మృతికి సంబంధించిన పోస్టుమార్టం రిపోర్ట్? వచ్చాకే మాట్లాడతామని, అనంతరం సమగ్ర విచారణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు.









# భూసేకరణ పై కవిత, విశారదన్ మహారాజ్ సమరభేరి

## వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా

**హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాకలం) :**

పరిగి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం రైతుల నుంచి బలవంతంగా భూములు సేకరించడాన్ని నిరసిస్తూ కవిత, విశారదన్ మహారాజ్ సమరభేరి నిర్వహించారు. వికారాబాద్ జిల్లా ఆర్డీవో కార్యాలయం వద్ద రైతులతో కలిసి నిరసన చేపట్టారు.దీనితో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ నేతృత్వంలో రైతులు భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో కవిత, విశారదన్, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసుల తీరుపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పరిశ్రమల పేరుతో చిన్న, సన్నకారు రైతుల నోటికాడ బుక్కను ప్రభుత్వం లాక్కుంటోందని మండిపడ్డారు. కల్లాపూర్, రాపోల్, భట్ల చందారం వంటి గ్రామాల్లో రైతుల జీవనాధారమైన భూములను గుంజు కోవడం అన్యాయమన్నారు. సేకరిస్తున్న 1200 ఎకరాల్లో వెయ్యి ఎకరాల వరకు అసైన్డ్ భూములే ఉన్నాయని, ఇవన్నీ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందినవని ఆమె గుర్తు చేశారు. ఒకవైపు మూసీని బాగు చేస్తామంటూనే, మరోవైపు మూసీ పరీవాహక ప్రాంతాల్లో ఫ్యాక్టరీలు పెట్టి కాలుష్యాన్ని పెంచుతున్నారని విమర్శించారు.?గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో పెనం మీద ఉన్న రైతుల పరిస్థితి,తాజాగా కాంగ్రెస్ పాలనలో పొయ్యిలో పడ్డట్టుగా తయారైందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు.



రైతు భరోసా, రుణమాఫీ, మద్దతు ధర వంటి హామీలను తుంగలో తొక్కిన ప్రభుత్వం,నేడు భూములను లాక్కొని రైతులను గోస పెడుతోందని ధ్వజమెత్తారు. రైతులకు అన్యాయం జరిగిన ప్రతిచోటా తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు. రానున్న పది రోజుల్లో కొత్త ప్రాంతీయ పార్టీ ఆవిర్భవించబోతోందని, ఆ తర్వాత ప్రజా సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె వెల్లడించారు. బలవంతపు భూసేకరణను నిలిపివేసే వరకు విశ్రమించబోమని, పిడికిలెత్తి పోరాడి రైతుల హక్కులను కాపాడుకుంటామని తేల్చి చెప్పారు.

# విహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్ కి దళిత రత్న

మల్కాజిగిరి,ఏప్రిల్ 15(ప్రజా కలం ప్రతినిధి) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఎన్ వినయ్ కి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందిస్తున్న దళిత రత్న అవార్డును రవీంద్రభారతిలో అందజేసినట్లు వినయ్ తెలిపారు.ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నేను చేస్తున్న పోరాటం వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల సంక్షేమం కోసం వికలాంగుల సమస్యలపై ప్రత్యేకంగా ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయం కోసం కూడా అలుపెరుగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగతో నడుస్తున్న అందున నన్ను గుర్తించి నాకు ఈ అవార్డు ఇవ్వడం కమిటీ వారికి నా వార్డుకు సహకరించిన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజిగిరి వారికి,జాతీయ నాయకులు ఎమ్మార్పీఎస్ తిప్పారపు లక్ష్మం మాదిగ,మనోహర్,అంజి తదితరులకు ధన్యవాదాలు చెబుతున్నానని తెలిపారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com